
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
అనుబంధం
10.8.2025
యుద్ధ భయాల
ప్రీహ్ విహార్

సూర్య www.suryaa.com

## ఛైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్య ప్రకాశరావు**
**ఛైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక**

**రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే శాఖ రౌండ్ ట్రిప్ ప్యాకేజీ స్కీమ్ కింద రిటర్న్ ఛార్జీలపై డిస్కౌంట్ను ప్రవేశపెట్టినట్టు వార్తలొస్తున్నాయి. ఇది ఎంవరకు ప్రయోజనం. మీకు తెలిసిన వివరాలు తెల్పండి.**

**– మారింపల్లి శ్రీనివాసరావు, వెంకటపాలెం, రాజమండ్రి**

అవును శ్రీనివాసరావుగారూ పండుగల సీజన్లో ప్రయాణికుల రద్దీని నియంత్రించడానికి, సౌకర్యాలను పెంచడానికి ఇప్పుడు ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టింది. 2025 ఆగస్టు 14వ తేదీన నుంచి రౌండ్ ట్రిప్ ప్యాకేజ్ స్కీమ్ అమల్లోకి వస్తుంది. ఆన్ లైన్లో లేదా ఆఫ్లైన్లో వినియోగించుకోవచ్చు. ముఖ్యంగా దీపావళి, ఛట్ పండుగలను ఉద్దేశించి రైల్వే శాఖ ఆ స్కీమ్ను ప్రవేశపెట్టింది. రైల్వే బుకింగ్ వెబ్సైట్లోని 'కనెక్టింగ్ జర్నీ' ఫీచర్ ద్వారా ప్రయాణికులు రౌండ్ ట్రిప్ ప్యాకేజ్ స్కీమ్ను ఉపయోగించకోవచ్చు. 20 శాతం డిస్కౌంట్ పొందవచ్చు. అక్టోబర్ 13వ తేదీన నుంచి అక్టోబర్ 26వ తేదీ మధ్య స్వస్థలాలకు వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకోవాలి. ఆ తర్వాత నవంబర్ 17వ తేదీ నుంచి డిసెంబర్ 1వ తేదీ మధ్యలో తిరుగు ప్రయాణానికి టికెట్ తీసుకోవాలి. ఒకేసారి రెండు వైపుల టికెట్స్ బుక్ చేసుకునే విధంగా ఆ స్కీమ్ ప్రోత్సహిస్తోంది. రైల్వే శాఖ చెప్పిన తేదీల్లో తిరుగు ప్రయాణం చేస్తే వారికి 20 శాతం రాయితీ రానుంది.

తిరుగు ప్రయాణ టికెట్ బేస్ ఛార్జీపై 20% తగ్గింపు లభించనుంది. అయితే రెండు టికెట్స్లో ప్రయాణికుల పేర్లు బుక్ చేసుకోవాలి. రెండు టికెట్స్ కూడా కన్ఫర్మ్ అయితే డిస్కౌంట్ వస్తుంది. ఆ స్కీమ్ కింద వచ్చే రాయితీకి %ూా=ా% నియమాలు వర్తించవు. 20% రాయితీ తిరుగు ప్రయాణం ప్రాథమిక ఛార్జీపై మాత్రమే ఉంటుంది. రౌండ్ ట్రిప్ ప్యాకేజీ పథకం కింద బుక్ చేసుకున్న టిక్కెట్లకు ఛార్జీల వాపసు కూడా ఉండదు.అయితే ప్రభావాన్ని అంచనా వేయడానికి, ప్రయాణికుల నుంచి అభిప్రాయాన్ని పొందడానికి పథకాన్ని ప్రయోగాత్మకంగా అమలులోకి తీసుకువస్తున్నట్లు భారతీయ రైల్వే ప్రకటించింది. మెరుగైన సౌకర్యాలు, ప్రయాణికుల రద్దీ నిర్వహణ, మెరుగైన సేవల డెలివరీని నిర్ధరించడానికి పండుగ సీజన్ కాలంలో రెండు దిశల్లో రైళ్ల వినియోగాన్ని పెంచడం ప్రధాన ఆలోచనగా తెలిపింది.

**లైంగిక చర్యకు సమ్మతి తెలపడానికి 18 ఏళ్లు దాటినవారే అర్హులన్న నియమాన్ని కేంద్ర ప్రభుత్వం సమర్థించడం సహేతుకం. ఇందుకు సంబంధించి సుప్రీ కోర్టుకు నివేదించడం హర్షణీయ పరిణమం. ఈ విషయమై మీ అభిప్రాయం చెప్పాలని మనవి.**

**– కె. లలిత కుమరి, హైదరాబాద్**

అవును లలితగారూ లైంగిక సమ్మతి వయోపరిమితిని 18 నుంచి 16 సంవత్సరాలకు తగ్గించాలంటూ సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ చేసిన వాదనను కేంద్రం తోసిపుచ్చుతూ బాలికల ఆరోగ్యంపై తన నిబద్ధతని చాటుకుంది. మైనారిటీ తీరని బాలబాలికలను లైంగిక మోసాలు, దోపిడీల నుంచి కాపాడేందుకు ఈ విధానాన్ని ఉద్దేశపూర్వకంగా, బాగా ఆలోచించి అమలు చేస్తున్నట్టు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది.యువతీ యువకుల మధ్య శృంగార భరిత ప్రేమ పేరుతో ఈ వయోపరిమితిని, తగ్గించడం లేదా సవరించడం చట్టవ్యతిరేకమేకాక, చాలా ప్రమాదకరం అని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటి లిఖిత పూర్వకంగా సుప్రీంకోర్టుకు తెలియజేశారు. పిల్లల మౌనాన్ని, భావోద్వేగాలను ఆసరాగా చేసుకొని లైంగిక దురాగతాలకు పాల్పడే వారిని ఈ పరిమితి కట్టడి చేస్తుందని ఆమె అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. లైంగిక సమ్మతి వయోపరిమితిని తగ్గిస్తే అదే సాకుగా పిల్లల అక్రమ రవాణా, బాలలపై జరిగే నేరాలు అడ్డూ, అదుపూ లేకుండా పెరిగిపోతాయని ప్రభుత్వం పేర్కొంది.

పోక్సో చట్టం కింద లైంగిక కార్యకలాపాలకు సమ్మతి తెలిపే వయసును 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించాలని సుప్రీంకోర్టుకు అమికస్ క్యూరీ, సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ విజ్ఞప్తి చేశారు. పోక్సో చట్టం 2012, ఐపీసీ సెక్షన్ 375 ప్రకారం 16–18 ఏళ్ల వయసులో ఉన్నవారి లైంగిక కార్యకలాపాలను పూర్తిగా నేరంగా పరిగణించడాన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. ప్రస్తుత చట్టం కౌమారదశలో ఉన్నవారి మధ్య ఏకాభిప్రాయ ప్రేమ సంబంధాలను నేరంగా పరిగణిస్తుందని, ఇది వారి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తుందని అభిప్రాయపడ్డారు.

"పోక్సో చట్టం కౌమారదశలో ఉన్నవారి మధ్య ఏకాభిప్రాయ సంబంధాలను తప్పుగా చూపిస్తోంది. వారి స్వయంప్రతిపత్తి, పరిపక్వత, సమ్మతిని విస్మరిస్తుంది. 16– 18 సంవత్సరాలకు సమ్మతి వయసును పెంచడాన్ని సమర్థించడానికి ఎటువంటి హేతుబద్ధమైన కారణం లేదా అనుభావిక డేటా లేదు. చర్చ జరగకుండానే సెక్స్ సమ్మతి వయసును 18ఏళ్లకు పెంచారు. లైంగిక కార్యకలాపాల సమ్మతి వయసు 16ఏళ్లని జస్టిస్ వర్మ కమిటీ చేసిన సిఫార్సుకు ఇది విరుద్ధంగా ఉంది. ప్రస్తుతం కౌమారదశలో ఉన్నవారు ముందుగానే యుక్తవయస్సును పొందుతారు. వారు తమకు నచ్చిన ప్రేమ, లైంగిక సంబంధాలను ఏర్పరచుకోగలరు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నుంచి వచ్చిన ఫలితాలతో సహా శాస్త్రీయ, సామాజిక డేటా టీనేజర్లలో లైంగిక కార్యకలాపాలు అసాధారణం కాదని సూచిస్తున్నాయి. 2017– 2021 మధ్య 16–18 ఏళ్ల వయసు గల మైనర్లపై పోక్సో కేసులు 180 శాతం పెరిగాయి." పోక్సో చట్టం ప్రకారం, ఇద్దరు వ్యక్తుల మధ్య లైంగిక సంబంధం విషయంలో సమ్మతి వయసుపై కొన్నాళ్ల క్రితం లా కమిషన్ కీలక వ్యాఖ్యలు చేసింది. లైంగిక కార్యకలాపాల్లో పాల్గొనడానికి అంగీకారం తెలిపే కనీస వయసు 18 సంవత్సరాల నుంచి 16 ఏళ్లకు తగ్గించాలనే వాదనను తిరస్కరించింది.

# తెలంగాణ ఉద్యమంలో ఎగిసిన కెరటం - ఉద్యమ నిలువెత్తు శిఖరం గద్దర్

## లెజెండ్




బుర్రకథ విఠల్, తెలంగాణ ఉద్యమానికి వన్నెలద్దిన ప్రజా నాట్య శిఖమణి కళాకారుడిగా,అణగారిన వర్గాలపై భూస్వామ్య వర్గాలు అనుసరించిన పెత్తందారీ పోకడలను ప్రశ్నించిన తిరుగుబాటు గొంతుక,తుది వరకూ కూడా పీడిత వర్గ పక్షపాతిగా జీవనం సాగించిన ఉద్యమ ఊపిరి, అన్యాయం,దౌర్జన్యాలపై తిరుగుబాటు బావుట ఎగురవేసిన అరుణ కిరణం, విప్లవ సూరీడు గద్దర్ ఇకలేరు.దీంతో ఒక విప్లవ స్వర గొంతుక మూగబోయినట్లయింది.ఎల్లవేళలా సామాన్య, బడుగు,బలహీన వర్గ ప్రజల మధ్యనే వుంటూ వారికి ఏ సమస్య వచ్చిన తన తూటాల వంటి మాటలనే జోడించి వాటిని పాటలుగా మలుస్తూ వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఏకరువు పెట్టే ఒక సామాన్య ప్రజల శ్రేయోభిలాషి గద్దర్ గారు.

ఊపిరితిత్తులు,మూత్రపిండాల సమస్యలతో ఆసుపత్రి లో చికిత్స పొందుతూ విధి వక్రించి చివరకు కోలుకోలేక మృత్యు కౌగిట్లోకి చేరుకోవడం అనేది నిజంగా అత్యంత దురదృష్టకరమైన విషయం.ఈ దుర్వార్త ఆయన సిద్ధాంతాలను,విప్లవ పంథాను ఇష్టపడే ఆశేష ప్రజానీకానికి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రతి యొక్క నిరుపేద,సామాన్య ప్రజానీకానికి ఏ మాత్రం జీర్ణించుకోలేని, మింగుడు పడని విషయం. అదేవిధంగా విప్లవాన్ని, తిరుగుబాటు ధోరణి నే తన ఏకైక ఏజెండాగా మార్చుకున్న గద్దర్ గారి ప్రత్యేకతను, ఆయన గొప్పతనాన్ని గురించి చెప్పాల్సివస్తే నడుముకు తెల్ల పంచె, ఒంటి పై నల్లటి గొంగడి,చేతికి కడియాలు,

కాళ్లకు గజ్జలు,తలకు ఎర్రటి వస్త్రంతో ఇలా ఆయన ఎక్కడికి వెళ్లిన ఓ క ప్రత్యేక ఆకర్షణగా నిలువడం అనేది ఆయనకే సొంతం.ఇక తల్లి నుంచి జానపదాన్ని వారసత్వంగా అందిపుచ్చుకున్న ఆయన,అనంతర కాలంలో తన ఆట పాటలతో తెలుగు గడ్డను అలరించడం,ప్రజలకు ఆత్మీయ బంధువుగా మారడం, వారి తలలో నాలుక లాగా మెలగడమే కాదు,వివిధ సామాజిక రుగ్మతలపై పోరాడిన ఒక అగ్ని శిఖరం, ఉద్దండుడు,యోదానుయోధుడు ఈ గద్దర్ గారు అనడంలో ఎలాంటి సందేహం లేదు.



అంతేకాదు హైదరాబాద్ ఉస్మానియా ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన ఆయన 1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థిగా పాల్గొని జైలుకు వెళ్లిన చరిత్ర, అలాగే తన ఉద్యమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఏకంగా 1984 లో కెనరా బ్యాంకు లో తనకు ఉన్న క్లర్క్ ఉద్యోగానికి సైతం రాజీనామా సమర్పించిన ఆయన తీరు తెన్నులు, ఆశయాలు, వ్యక్తిత్వం,గుణ గణాలు ఎంతైన ఆసక్తిదాయకం ఇక ఆయన ఉద్యమ ప్రస్థానం గురించి చెప్పాల్సివస్తే ఆరంభంలో అంబేద్కర్ పై,తర్వాత అల్లూరి సీతారామరాజుపై బుర్ర కథలు చెప్పారు.ఆ తర్వాత ఆర్ట్ లవర్స్ అసోసియేషన్ లో చేరి అనంతరం ఉద్యమంలోకి వెళ్ళాడు.అంతేగాకుండా తాను జన్మించిన సొంత ఊరు తుప్రాన్ కు ఏదైనా గొప్ప పని చేయాలనే దృఢ సంకల్పంతో కిషాపూర్ హల్దీ వాగు పై ఎత్తిపోతల పథకాన్ని నిర్మింప చేయాలనే తలంపుతో అప్పటి తెలంగాణ సీఎం కెసిఆర్,మంత్రి హరీష్ రావును కలిసి దాని నిర్మాణానికి 3.50 కోట్లను విడుదల చేసిన అంకుటిత దీక్ష పరుడు, కారణజన్ముడు ఈ విప్లవ జ్వాల గద్దర్ గారు.దీంతో ఇప్పుడు తుప్రాన్ చెరువు క్రింద వెయ్యి ఎకరాల అయకట్టుకు నీరందుతున్నది అంటే ఆయన చేసిన స్వయంకృషి,చూపిన పోరాటపటిమ ఎంతటి కార్యదీక్షతత్పరతను చాటుకుంటున్నదో మనమంతా ఇట్టే ఊహించవచ్చు.

ఏదిఏమైన సామాన్య,అణగారిన ప్రజల శ్రేయస్సే,అభివృద్దే లక్ష్యంగా తన చివరి చరమాంకం వరకు,ఆఖరి,అంతిమ మజిలీ వరకు జీవించిన గద్దర్ అలపించిన సిరిమల్లె చెట్టు కింద లచ్చుమమ్మో లచ్చుమమ్మ అంటూ అమ్మకు గుండెల్లో గుడి కట్టిన పదం, నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా, తొడబుట్టిన రుణం తీర్చుకుంటూనే చెల్లెమ్మ అంటూ రక్త సంబంధాన్ని రంగరించిన గొంతుక,పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షకు పతాకమై నిలిచిన గీతిక. ఇంకా చెప్పుకుంటూ పోతే నిత్యం ఎన్నో మరెన్నో పాటలు వ్రాసి దానికి అనుగుణంగా సామాన్య ప్రజల మధ్యలో నాట్యమాడుతూ ఆయన పాట పాడే,అలపించే విధానం నభూతో న భవిష్యత్ అని చెప్పవచ్చు.ఒక విధంగా ఇలాంటి చైతన్య,విప్లవ,తిరుగుబాటు పంథానే ఆయనకు కోట్లాది మంది అభిమాన గణం ఏర్పడేలా చేసింది.ఏమైనా ఒక గొప్ప వ ం ఎ ా న ం బ , ా వ ు డ ం , వ ం ఎ ా పురుషుడు,సామాన్య,నిరుపేద ప్రజల శ్రేయోభిలాషి అయిన గద్దర్ గారి శాశ్వత నిష్క్రమణ పీడిత, బడుగు,బలహీన వర్గాలకు తీరని లోటు అనడంలో ఎలాంటి సందేహం లేదు.అమర్ రహే,అమర్ రహే ప్రజా చైతన్య స్ఫూర్తి అయిన ఈ గద్దర్ గారు. అదేవిధంగా ఆ నిలువెత్తు శిఖరం,విప్లవ జ్వాల గద్దర్ గారి రెండవ వర్ధంతి అయిన ఈ ప్రత్యేక విషాద,బాధాకరమైన సమయాన ఆయన పవిత్ర ఆత్మకు స్వర్గంలో శాంతి చేకూరాలని మానవతావాదులు అయిన ప్రతి ఒక్కరూ కూడా మనసా,వాచ,కర్మణ హృదయపూర్వకంగా కోరుకుంటారు అనడంలో ఎలాంటి సందేహనికి తావులేదు.అన్నింటికి మించి పేద,బడుగు,పీడిత వర్గాల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా,ఒక గొప్ప ఆశయంతో ఓ మంచి ఆదర్శమైన అమూల్యమైన జీవితాన్ని గడిపిన ఓ తారజువ్వ,అగ్ని జ్వాల వంటి గద్దర్ గారికి మనమంతా ఒక్కసారి చేయేత్తి ఈ ప్రత్యేక సందర్భంగా లాల్ సలాం చేద్దాం

**– బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660**

## పాఠకుల లేఖలు




### ముఖచిత్ర కథనం

శ్రావన శుక్ర వారం నాడు ఆచరించే వరలక్ష్మి వ్రతం గురించి ఆచరించాల్సిన పద్దతులు గురించి విపులంగా వివరించారు. పూజా పద్దతులు గురించి ప్రత్యేకంగా అందించిన ఆదివారం అనుబంధం చాలా బాగుంది. ఈ ఆదివారం అనుబంధంలో విపులమైన వ్యాసం ప్రచురించిన సంపాదకవర్గానికి, ప్రచురణ కర్తలకు, యాజమాన్యానికి, ప్రధానంగా రచయితకు ధర్న్యావాదాలు వివరణలతో కూడిన వ్యాసం ప్రచురించి తెలియని ఎన్నో విషయాలు తెలిపారు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

– ఎలకల రవికుమార్, విశాఖపట్నం

– లింగమనేని రాజేష్, అనపర్తి

–వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్

### సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

–కస్తూరి శివరావు, విజయవాడ

–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్

### బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

–కోరుట్ల రమాదేవి, తెనాలి

## నవకవిత్వం

### జీవితం అంటే

జీవితం అంటే
కలతలు కన్నీళ్లు ఉంటాయి
సుఖాలు సంతోషాలు ఉంటాయి
పూలతో నిండిన అందమైన దారులు ఉంటాయి
ముళ్లతో నిండిన వికృతమైన బాటలు ఉంటాయి
సుఖం దుఃఖం మేలు కలయిక ఈ జీవనం
ఒకసారి జీవించి చూడు
నా తలరాత ఇదే అనుకోకు
నాకు ఇంతే ప్రాప్తం అనుకోకు
నాకు దొరికిందే ఎక్కువ అనుకో
నాకు లభించిన జీవితం గొప్పది అనుకో
నాకు అదృష్టం లేదు అనుకోకు
నేను కష్టపడి సాధించాలి అనుకో
ఒకసారి జీవించి చూడు
జీవితం తీయనైన ప్రయాణం
జీవితం చేదు నిండిన అనుభవం
జీవితం ఒక తేలికైన మార్గం
జీవితం ఒక భారమైన అనుబంధం
లోకం నిండు చంద్రునిలో లోపం వెతుకుతుంది
లోపం వెతకాలని చూడకు
సుగుణం ఆభరణంలాగ ధరించుకో
ఒకసారి జీవించి చూడు

అరుణ డేనియల్
9000606889

### స్వాతంత్ర్య దినోత్సవం

బ్రిటీష్ వాడు వ్యాపారమని వచ్చి
దేశాన్ని ఆక్రమించుకొని
అణచివేతకు గురిచేస్తూ
ప్రజలను బానిసలుగా చూస్తుంటే!!
పిడికిళ్ల బిగుసుకొని
ప్రతిమనిషీ సిపాయిగా మారి
చేసిన తిరుగుబాటు మొదలు
ఊపిరి పోసుకున్న ఉద్యమాలెన్నో!!
బోసు ఉద్యమ శ్వాసగా
మహాత్ముడు పోరాట ఆత్మగా
భగత్ సింగ్, చంద్రశేఖర్
ప్రాణ త్యాగాల సాక్షిగా!!
ఎందరో వీరుల రక్తం
భరత మాత తిలకంలా
వారు వొదిలిన శ్వాసలు
ఎగురుతున్న జెండా రెపరెపలుగా!!

స్వాతంత్ర గాలులు వీచినరోజు
చేయెత్తి దేశానికి జై కొట్టే రోజు!!
మనమంతా ఒక్కటే అని నినదించే రోజు
స్వాతంత్ర్య దినోత్సవ రోజు!!

– జగ్గయ్య.జి
9849525802

# వాహన చోధకులకు ఒక విశ్రాంతి గృహం 'అప్నా ఘర్'

మన దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిది భారతీయ రవాణా రంగం. లక్షలాది కిలోమీటర్ల జాతీయ రహదారులు దేశానికి జీవనాడి. ఈ రహదారులపై నిరంతరం కష్టపడి ప్రయాణిస్తూ సకాలంలో సరుకులను గమ్యస్థానాలకు చేర్చే ట్రక్కు డ్రైవర్లు నిజమైన రోడ్డు యోధులు. అయితే వారి జీవితాలు చాలా కాలంగా సవాళ్లు, ప్రమాదాలతో కూడుకున్నవి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన "అప్నా ఘర్" కార్యక్రమం ఒక గొప్ప అడుగు. ఇది ప్రధాన రహదారుల వెంబడి ట్రక్కు డ్రైవర్లకు ప్రత్యేక విశ్రాంతి సౌకర్యాలను అందిస్తుంది.

APNA GHAR
GHAR SE DOOR GHARONDA APNA
A Government of India Initiative

**భారతీయ ట్రకింగ్ పరిశ్రమలో డ్రైవర్ల కష్టాలు:**

వివిధ నివేదికల ప్రకారం, భారతదేశపు రోడ్డు రవాణా రంగం ఒక భారీ పరిశ్రమ. మన దేశంలో సుమారు 40 లక్షల ట్రక్కులు తిరుగుతున్నాయి. కానీ, ట్రక్కు డ్రైవర్ల కొరత తీవ్రంగా ఉంది. సుమారు 60 లక్షల ట్రక్కులకు కేవలం 36 లక్షల మంది డ్రైవర్లు మాత్రమే ఉన్నారని అంచనా. దీనివల్ల చాలా ట్రక్కులు పనిలేకుండా నిలిచిపోతున్నాయి. ఈ డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు చాలా ఉన్నాయి. వారు ఎక్కువ గంటలు పనిచేయడం, క్రమరహిత షిఫ్టులు, కుటుంబాలకు దూరంగా చాలా కాలం గడపడం వంటివి సాధారణం. ఈ కఠినమైన జీవనశైలి వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దృష్టిలోపం, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు సాధారణం. అంతేకాకుండా, హైవేల వెంబడి సరైన, సురక్షితమైన పరిశుభ్రమైన విశ్రాంతి స్థలాలు లేకపోవడం వల్ల చాలామంది డ్రైవర్లు తమ ట్రక్కుల్లోనే లేదా రోడ్డు పక్కన ఉండే ధాబాల్లోనే నిద్రపోవాల్సి వస్తుంది. దీనివల్ల వారి శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, డ్రైవర్ల అలసత వల్ల రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ వృత్తికి ఉన్న సామాజిక చిన్నచూపు, తక్కువ జీతాలు వంటి కారణాల వల్ల యువత ఈ రంగంలోకి రావడానికి ఆసక్తి చూపించడం లేదు, ఇది డ్రైవర్ల కొరతను మరింత పెంచుతోంది.

**"అప్నా ఘర్" ప్రారంభం – లక్ష్యాలు:**

ఈ తీవ్రమైన సమస్యలకు పరిష్కారంగా ట్రక్కు డ్రైవర్లకు మెరుగైన భద్రతను అందించడంతోపాటు వారి సంక్షేమానికి పాటుపడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ 'అప్నా ఘర్' అనే ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించింది. "అప్నా ఘర్" కార్యక్రమం అధికారికంగా జూలై 31, 2025న ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా సుదూర ప్రయాణాలు చేసే ట్రక్కు డ్రైవర్లకు సదుపాయాలను మెరుగుపరచడం దీని లక్ష్యం. ఈ ఏడాది జూలై 1 నాటికి దేశవ్యాప్తంగా హైవేలను ఆనుకుని ఉన్న రిటైల్ అవుట్ లెట్ల (ఆర్వోలు) వద్ద ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) 368 'అప్నా ఘర్' కేంద్రాలను ఏర్పాటు చేశాయి. వాటిలో 4611 పడకలతోపాటు ఇతర సదుపాయాలూ ఉన్నాయి.

ఈ కార్యక్రమం ప్రధానంగా మూడు లక్ష్యాలతో పనిచేస్తుంది. మొదటిది విశ్రాంతి, అలసట నుండి ఉపశమనం కల్పించడం. డ్రైవర్లకు సురక్షితమైన, సరసమైన ధరలో విశ్రాంతి స్థలాన్ని అందించడం ద్వారా అలసట వల్ల వచ్చే ప్రమాదాలను తగ్గించడం. రెండవది ఆరోగ్యం, పరిశుభ్రతను మెరుగుపరచడం. పరిశుభ్రమైన టాయిలెట్లు, ప్రత్యేక స్నానపు గదులు, శుద్ధి చేసిన తాగునీరు, తక్కువ ధరలో భోజనం అందించడం ద్వారా డ్రైవర్లలో ఉన్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం. చివరిది పని పరిస్థితులను మెరుగుపరచడం రోడ్డు భద్రతను ప్రోత్సహించడం. డ్రైవర్ల పని పరిస్థితులను మెరుగుపరచి ఈ వృత్తిని మరింత ఆకర్షణీయంగా మార్చడం, వారికి సరైన విశ్రాంతిని కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం. డ్రైవర్లకు ఈ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉండేలా ఒక మొబైల్ అప్లికేషన్ను కూడా ప్రవేశపెట్టారు. దీని ద్వారా డ్రైవర్లు తమ మార్గంలో ఉన్న విశ్రాంతి స్థలాలను కనుగొని బుక్ చేసుకోవచ్చు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోంది. బుకింగ్లు, యాప్ డౌన్లోడ్లు రోజురోజుకు పెరుగుతున్నాయి. డ్రైవర్లను ప్రోత్సహించేందుకు ఒక పథకాన్ని కూడా ప్రారంభించారు. ఇందులో డ్రైవర్లు నిర్ణీత మొత్తంలో హై-స్పీడ్ డీజిల్ కొనుగోలు చేస్తే వారికి డార్మిటరీలో ఉచితంగా బస చేసే అవకాశం కల్పిస్తున్నారు.

**ప్రమాదాల తగ్గింపుతో సంబంధం:**

డ్రైవర్ అలసట వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. సరైన విశ్రాంతి, నిద్ర లేకపోవడం వల్ల డ్రైవర్ల నిర్ణయాలు, ప్రతిస్పందన సమయం దెబ్బతింటాయి, ప్రమాదాల సంభావ్యత పెరుగుతుంది. "అప్నా ఘర్" కార్యక్రమం ఈ సమస్యను నేరుగా పరిష్కరిస్తుంది. విశ్రాంతి తీసుకునేందుకు ఒక సురక్షితమైన, సౌకర్యవంతమైన స్థలాన్ని అందించడం ద్వారా, డ్రైవర్లు తాజాగా, ఉత్సాహంగా తమ ప్రయాణాన్ని కొనసాగిస్తారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ప్రారంభంలో దీని ప్రభావంపై దీర్ఘకాలిక డేటా అందుబాటులో లేనప్పటికీ, డ్రైవర్లు ఈ సౌకర్యాలను ఉపయోగించడం వల్ల రోడ్డు భద్రత మెరుగుపడుతుందని ఆశిస్తున్నారు.

**సవాళ్లు – భవిష్యత్ ప్రణాళికలు:**

"అప్నా ఘర్" కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తున్నప్పటికీ, దీని అమలు, విస్తరణలో కొన్ని సవాళ్లు ఉన్నాయి. భారతీయ ట్రకింగ్ పరిశ్రమ భారీగా ఉంది, మన హైవేలు చాలా విస్తృతంగా ఉన్నాయి. ప్రస్తుతమున్న 368 సౌకర్యాలు, ఒక మంచి ప్రారంభం అయినప్పటికీ, డ్రైవర్లందరికీ సరిపోవు. ప్రభుత్వం మార్చి 2027 నాటికి 1,000 ఇంధన కేంద్రాల వద్ద ఇలాంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఒక సానుకూల అడుగు. అలాగే, మొబైల్ యాప్ ఒక మంచి ఆలోచన అయినప్పటికీ, చాలామంది డ్రైవర్లు సాంకేతిక పరిజ్ఞానం లేనివారు. ఈ కార్యక్రమం గురించి సాంప్రదాయ పద్ధతులలో ప్రచారం చేయడం, ఈ సౌకర్యాల వద్ద సహాయం అందించడం చాలా ముఖ్యం. అంతేకాకుండా అన్ని కేంద్రాలలో పరిశుభ్రత, భద్రత సేవల నాణ్యతను ఒకే విధంగా ఉండేలా చూడటం అవసరం. ఈ సవాళ్లను పరిష్కరించడానికి ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యాలు, వ్యూహాత్మక విస్తరణ ప్రణాళిక, అవగాహన కల్పించే ప్రచారాలు అవసరం. ఈ సమస్యలను పరిష్కరించడం ద్వారా, "అప్నా ఘర్" కార్యక్రమం కేవలం ఒక మంచి ఉద్దేశ్యంతో కూడిన కార్యక్రమం మాత్రమే కాకుండా, ట్రక్కు డ్రైవర్ల జీవితాలను, దేశ రవాణా రంగాన్ని పూర్తిగా మార్చగలిగే శక్తిగా మారుతుంది.

జనక మోహన రావు దుంగ
8247045230

సూర్య

బాలల కథ



# బుడత

## మంత్రి తెలివి



కౌశాంబీ రాజ్యాన్ని కీర్తిసేనుడనే మహారాజు పరిపాలించేవాడు. అతనికి మహామంత్రిగా సుబుద్ధి ఉండేవాడు. అతడు చాలా తెలివైనవాడు .

ఒకసారి రాజుగారి అంతఃపురంలో ఒక బంగారు హారం దొంగిలించబడింది. అది అంతపురంలో పనిచేసే పరిచారకులతో పాటు ఆ భటులే ఈ పని చేశారని రాజు భావించాడు. వెంటనే మహా మంత్రికి అంతఃపురం పరువు మర్యాదలకు భంగం కలగకుండా దొంగను పట్టుకోమని సూచించాడు.

మంత్రి సుబుద్ధి వారందరినీ పిలిచి మర్యాదగా ఆ దొంగతనం చేసింది ఎవరో చెప్పమన్నాడు. ఒకవేళ వారు నిజం చెప్పకుంటే శిక్ష తీవ్రంగా ఉంటుందని వారిని హెచ్చరించాడు కూడా! అయినా మంత్రి మాటలు విని ఎవ్వరూ మాట్లాడలేదు. మంత్రి ఒక్కొక్కరినే ప్రశ్నిస్తే అందరూ కూడా తాము తీయలేదంటే తాము తీయలేదని అన్నారు. అప్పుడు మహామంత్రి ఒక గది చూపించి వారందరినీ అందులోకి వెళ్ళమన్నాడు . వారందరూ వరుసగా ఆ గదిలోనికి వెళ్లారు. అక్కడ ఒక బంగారు గిన్నెను ఉంచారు. దానిని కళ్లార్పకుండా చూస్తూ అందర్నీ ముందుకు కదలమని మంత్రి సూచించాడు.

ఆ భటులు, పరిచారకులు అందరూ వరుసగా ఆ బంగారు గిన్నెను చూస్తూ ముందుకు కదిలారు. ఇంతలో ఒక భటుణ్ణి చూసిన మంత్రి తన భటులతో అతనిని బంధించమని చెప్పాడు . వెంటనే వారు ఆ భటుని బంధించారు. మంత్రి అతనితో " ఏమోయ్! నీవే ఆ బంగారు హారాన్ని దొంగిలించావు. అంతేకదూ ! నిజం చెప్పు" అని గద్దించాడు. ఆ భటుడు తన తప్పును ఒప్పుకొని మన్నించమని మంత్రిని వేడుకున్నాడు. మంత్రి అతనిని కారాగారంలో బంధించమన్నాడు .

ఇది గమనించిన రాజు మంత్రి తో "ఆ భటుడు భయంతో ఆ బంగారు గిన్నెను చూడలేదనుకుంటాను. కదూ !మంత్రిగారూ!"అని ప్రశ్నించాడు. " అయ్యో! ఆ గిన్నెను చూశాడు మహాప్రభూ !"అన్నాడు మంత్రి. "మరి అతడే దొంగ అని ఎలా కనిపెట్టారు?" అని రాజు ప్రశ్నించాడు. అప్పుడు మంత్రి " ఏముంది మహారాజా! అంతఃపురంలో ఇదివరకే కొన్ని విలువైన చిన్న చిన్న వస్తువులు పోతున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఆ దొంగను ఎలాగైనా పట్టుకోవాలని నేనే అనుకున్నాను. ఇంతలోనే ఒక పెద్ద బంగారు హారం కూడా దొంగిలించబడింది. ఆ దొంగ వీరిలోనే ఉన్నారని నేను ఊహించాను. నా ఊహ నిజమైంది. అందుకే ఈ పథకం వేశాను. ఆ బంగారు వస్తువును చూడగానే ఆ దొంగ రెండు చేతులు ఆకస్మికంగా అలవాటు చొప్పున అతనికి తెలియకుండానే దానిని దొంగిలించుటకు ముందుకు వచ్చాయి . అది రహస్యంగా నేను చాటునుండి గమనించాను. అతడే దొంగ అని నేను నిర్ధారణకు వచ్చాను. అందువల్ల అతనికున్న ఆ చెడు అలవాటే అతనిని పట్టి ఇచ్చింది "అని అన్నాడు. మంత్రి తెలివితేటలకు రాజు ఎంతో సంతోషించాడు.

**సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,**
**9908554535**



రాముడొకడు పుట్టి రవికుల మీడేర్చె /
కురుపతి జనియించి కులము జెరచె
ఇలను బుణ్యపాప మీలాగు కాదొకొ /
విశ్వదాభిరామ వినురవేమ!

**తాత్పర్యం:** శ్రీరాముడు రఘువంశానికి ఖ్యాతి తెచ్చాడు. కాని దుర్యోధనుడి వల్ల కురువంశం నాశనమైపోయింది. ఇలలో పాప పుణ్యాలు ఈ విధంగా ఉంటాయని వీరు నిరూపించారు.









# వైద్య సంబంధాల నైతికత

ఒక వైద్యుడు, ప్రత్యేకించి మానసిక వైద్యుడు, తన రోగికి కేవలం మందులు లేదా సలహాలు ఇవ్వడమే కాదు, ఒక సురక్షితమైన, నమ్మకమైన వాతావరణాన్ని కూడా కల్పించాలి. వైద్య వృత్తిలో నైతికత అనేది ఎంత కీలకమో ఈ మధ్య వెలుగులోకి వచ్చిన ఒక ఘటన మరోసారి స్పష్టం చేసింది. మానసిక సమస్యలతో బాధపడుతున్న ఒక రోగిని చికిత్స చేస్తున్న మానసిక వైద్యురాలు పెళ్లి చేసుకోని ఆత్మహత్య చేసుకుంది . ఇది కేవలం ఒక వ్యక్తిగత సంఘటన కాదు, వైద్య నైతికతను, వృత్తిపరమైన సరిహద్దులను ఉల్లంఘించిన ఒక తీవ్రమైన ఉదాహరణ.



**మానసిక విశ్లేషణ**

క్లయింట్-కౌన్సెలర్ సరిహద్దుల ఉల్లంఘన (Boundary Violation): మానసిక కౌన్సెలింగ్‌లో థెరపెటిక్ బౌండరీస్ (Therapeutic boundaries) అనేవి చాలా కీలకమైనవి. ఇవి క్లయింట్ , కౌన్సెలర్ మధ్య ఉండాల్సిన వృత్తిపరమైన దూరాన్ని స్పష్టం చేస్తాయి. క్లయింట్ యొక్క గోప్యత, వ్యక్తిగత సమాచారం, కౌన్సెలింగ్ సమయం, క్లయింట్‌తో ఎలాంటి వ్యక్తిగత సంబంధాలు పెట్టు కోకూడదనేవి ఈ సరిహద్దులలో ఉంటాయి. ఈ కేసులో, వైద్యుడు తన రోగిని ప్రేమించానని చెప్పి, పెళ్లి చేసుకోవడానికి ప్రయత్నించడం ఈ సరిహద్దులను పూర్తిగా ఉల్లంఘించినట్లే.

**అధికృత దుర్వినియోగం Abuse of Power :** ఒక రోగి, ముఖ్యంగా మానసిక సమస్యలతో బాధపడుతున్న వ్యక్తి, కౌన్సెలర్‌పై పూర్తిగా ఆధారపడి ఉంటారు. రోగికి భద్రత, సహాయం చికిత్స అందించాల్సిన బాధ్యత వైద్యు డిపై ఉంటుంది. ఇలాంటి స్థితిలో, వైద్యుడు తన అధికార స్థానాన్ని దుర్వినియోగం చేసి, రోగి యొక్క బలహీనతను ఆసరాగా చేసుకుని వ్యక్తి గత సంబంధాలు పెట్టుకోవడం తీవ్రమైన నేరం. ఈ ప్రవర్తన రోగి యొక్క మానసిక స్థితిని మరింత దిగజార్చడమే కాకుండా, చికిత్సపై ఆమెకున్న నమ్మకాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది.

**ట్రాన్స్‌ఫరెన్స్ – కౌంటర్-ట్రాన్స్‌ఫరెన్స్: (Transference and Counter-transference):** ట్రాన్స్‌ఫరెన్స్: క్లయింట్ తన కౌన్సెలర్‌ను తన జీవితం లోని ముఖ్యమైన వ్యక్తి (ఉదాహరణకు, తల్లిదండ్రులు, భాగస్వామి) లాగా భావించడం. ఈ భావోద్వేగాలను కౌన్సెలర్ వృత్తిపరంగా నిర్వహిం చాలి.

**కౌంటర్-ట్రాన్స్‌ఫరెన్స్:** కౌన్సెలర్ తన క్లయింట్‌పై వ్యక్తిగత భావాలను (ప్రేమ, కోపం, ఆకర్షణ) పెంచుకోవడం. ఈ కేసులో వైద్యుడు ఈ కౌంటర్-ట్రాన్స్‌ఫరెన్స్ వల్ల ప్రభావితుడై, తన రోగిని వ్యక్తిగతంగా ఇష్టపడినట్లు స్పష్టమవుతోంది. ఇలాంటి సందర్భాలలో, కౌన్సెలింగ్ నిలిపివేసి, రోగిని వేరే నిపుణుడికి సిఫారసు చేయాలి.

**వైద్య ప్రభావంపై విపరీతమైన ప్రభావం:** ఒక వైద్యుడు తన రోగిని వ్యక్తిగత సంబంధంలోకి లాగినప్పుడు, వైద్యం యొక్క అసలు ఉద్దేశ్యం దెబ్బతింటుంది. చికిత్స ప్రక్రియ పూర్తిగా పక్కదారి పడుతుంది. రోగికి భవిష్యత్తులో ఏ వైద్యుడిపైనా నమ్మకం కలగకపోవచ్చు, ఇది వారి మానసిక ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుంది.

**వైద్య నైతికత చట్టపరమైన అంశాలు:** వైద్యం చేసే సమయంలో దాక్టర్ పేషెంట్‌ను పేషెంట్ లానే ట్రీట్మెంట్ ఇవ్వాలి.ఒక వైద్యుడు తన రోగిని ఎప్పుడూ వ్యక్తిగతంగా చూడకూడదు. ప్రత్యేకించి మానసిక వైద్యంలో, వైద్యుడు-రోగి సంబంధం కేవలం చికిత్సకు మాత్రమే పరిమితం కావాలి. అనేక అంతర్జాతీయ వైద్య సంఘాలు, ఇండియన్ సైకలాజికల్ అసోసియేషన్ వంటివి, క్లయింట్ కౌన్సెలర్ మధ్య వ్యక్తిగత లేదా లైంగిక సంబంధాలను పూర్తిగా నిషేధించాయి. చికిత్స పూర్తయిన తర్వాత కూడా కొంత కాలం వరకు ఇలాంటి సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి.

ఈ సంఘటన కేవలం ఒక వైద్యుడి వ్యక్తిగత వైఫల్యం కాదు, అది వృత్తిపరమైన నైతిక విలువలను గాలికి వదిలేసిన ఒక ఉదాహరణ. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే:

శిక్షణ: వైద్య విద్యలో నైతికత, వృత్తిపరమైన సరిహద్దుల గురించి మరింత శిక్షణ ఉండాలి.

**పర్యవేక్షణ:** యువ వైద్యులకు కౌన్సెలర్‌లకు సీనియర్ నిపుణుల పర్యవేక్షణ తప్పనిసరి చేయాలి. రోగుల హక్కుల రక్షణ: రోగుల హక్కుల గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలి. ఏదైనా అనుచిత ప్రవర్తన ఎదురైతే ఎలా ఫిర్యాదు చేయాలో తెలియజేయాలి. వైద్య వృత్తి ప్రజల నమ్మకంపై ఆధారపడి ఉంటుంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత ప్రతి వైద్యుడిపై ఉంది. వైద్యులు తమ వృత్తిపరమైన ధర్మాన్ని ఎప్పటికీ మరవకుండా ఉండాలి. ఎందుకంటే, ఒక రోగికి వైద్యుడు కేవలం చికిత్సకుడు మాత్రమే కాదు, ఒక ఆశాదీపం కూడా. ఆ ఆశాదీపం ఆరిపోకుండా చూసుకోవడం వైద్య వృత్తి యొక్క పవిత్ర కర్తవ్యం.



**డా.హిప్నో పద్మా కమలాకర్**
**కౌన్సెలింగ్ సైకో థెరపిస్ట్, హిప్నో థెరపిస్ట్**
**, 9390044031**

# భవిష్యత్ లీడర్ల కోసం స్లాట్ 2026 రిజిస్ట్రేషన్లు ప్రారంభం

అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు ఉన్నసింబయాసిస్ యూనివర్సిటీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే లా అడ్మిషన్ టెస్ట్ 2026 కోసం రిజిస్ట్రేషన్లు ఇప్పుడు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ అడ్మిషన్ టెస్ట్ ద్వారా భారతదేశంలోని న్యాయవాదులను పరివర్తనాత్మక న్యాయ విద్య వైపు మొదటి అడుగు వేయడానికి మేము ఆహ్వానిస్తున్నాము.

పరీక్ష తేదీలు డిసెంబర్ 20, 2025 (శనివారం) మరియు డిసెంబర్ 28, 2025 (ఆదివారం). సింబయాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ) నిర్వహిస్తున్న స్లాట్, పూణే, నోయిడా, హైదరాబాద్ మరియు నాగ్పూర్లలో ఉన్న సింబయాసిస్ లా స్కూల్స్ లో ప్రీమియర్ అండర్ గ్రాడ్యుయేట్ లా ప్రోగ్రామ్లకు సంబంధించిన ప్రవేశ పరీక్ష ఇది. స్లాట్ 2026 భారతదేశంలోని 68 నగరాల్లో నిర్వహించబడుతుంది. అభ్యర్థి యొక్క న్యాయ అధ్యయనాల పట్ల ఆప్టిట్యూడ్ను సమగ్రంగా అంచనా వేయడానికి ఈ పరీక్ష రూపొందించబడింది. ఈ పరీక్ష కంప్యూటర్-బేస్డ్ టెస్ట్ ఫార్మాట్ లో ఉంటుంది. మొత్తం 60 ప్రశ్నలకు 60 నిమిషాల్లో సమాధానాలు రాయాలి.

ఈ పరీక్ష ఏటా డిసెంబర్లో మాత్రమే నిర్వహించబడుతుంది. ఇందులో ఐదు కీలక విభాగాలు ఉన్నాయి: లాజికల్ రీజనింగ్, లీగల్ రీజనింగ్, అనలిటికల్ రీజనింగ్, రీడింగ్ కాంప్రహెన్షన్ మరియు జనరల్ నాలెడ్జ్. ప్రతి విభాగంలో 12 ప్రశ్నలు ఉంటాయి. ముఖ్యంగా, స్లాట్ అభ్యర్థులను రెండుసార్లు పరీక్ష రాయడానికి అనుమతిస్తుంది, ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకుంటారు. ముఖ్యంగా, స్లాట్ 2026లో నెగటివ్ మార్కింగ్ లేదు, ఇది ఇతర లా ఎంట్రన్స్ పరీక్షల నుండి దీనిని వేరు చేస్తుంది. స్లాట్ 2026 రిజిస్ట్రేషన్ మరియు చెల్లింపు నవంబర్ 30, 2025 (ఆదివారం)న ముగుస్తుంది.

స్లాట్ 01 కోసం అడ్మిట్ కార్డులు డిసెంబర్ 11, 2025 (గురువారం)న మరియు స్లాట్ 02 కోసం డిసెంబర్ 18, 2025 (గురువారం)న విడుదల చేయబడతాయి. అధికారిక రిజిస్ట్రేషన్ పోర్టల్లో డౌన్లోడ్ చేసుకోవ డానికి అందుబాటులో ఉండే ప్రతి అభ్యర్థి అడ్మిట్ కార్డ్ లో ఖచ్చితమైన పరీక్ష సమయాలు పేర్కొనబడతాయి. ఫలితాలు జనవరి 15, 2026 (గురువారం)న ప్రకటించబడతాయి. ఈ పరీక్ష అత్యంత గౌరవనీయమైన ఇంటిగ్రేటెడ్ లా ప్రోగ్రామ్లకు ప్రవేశ బిందువుగా పనిచేస్తుంది: బిఏ, బిఎల్ (ఆనర్స్.), బి బిఏ, బిఎల్. (ఆనర్స్.), బిఏ, బిఎల్, బి బిఏ, బిఎల్., మరియు బికావ, బిఎల్. (ఆనర్స్.), ఇది ఎస్–ఎల్ ఎస్ పూణే కింద కొత్తగా ప్రారంభించబడిన కోర్సు ఇది.

**అర్హత ప్రమాణాలు:**

దరఖాస్తుదారులు కనీసం 45% మార్కులు లేదా తత్సమాన గ్రేడ్తో ఏదైనా గుర్తింపు పొందిన బోర్డు నుండి ప్రామాణిక 12 (10o2) లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల విద్యార్థులకు, కనీసం 40% మార్కులు అవసరం.




**నమోదు ప్రక్రియ:**

స్లాట్ 2026 కోసం నమోదు చేసుకోవడానికి, అభ్యర్థులు అధికారిక రిజిస్ట్రేషన్ పోర్టల్ను https://www.slat-test.org/ ను సందర్శించాలి. వారి వ్యక్తిగత మరియు విద్యా వివరాలను పూరించాలి. వారి రిజిస్టర్డ్ ఇమెయిల్ లేదా మొబైల్ నంబర్కు పంపిన %ూ్యా%ని నమోదు చేయండి మరియు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లింపును పూర్తి చేయాలి. రిజిస్ట్రేషన్ ఫీజు పరీక్షకు రూ. 2250, కళాశాల ఎంపిక కోసం ప్రతి ప్రోగ్రామ్కు రూ. 1000 అదనపు రుసుము చెల్లించాలి.

రిజిస్ట్రేషన్ విజయవంతమైన తర్వాత, అభ్యర్థులు వారి స్లాట్ ఐడి మరియు పాస్ వర్డ్ ను ఇమెయిల్ మరియు ఎస్ఎంఎస్ ద్వారా అందుకుంటారు. ఏవైనా ప్రశ్నలకు, అభ్యర్థులు వారి స్లాట్ ఐడి తో లాగిన్ అయి ప్రశ్నను అడగవచ్చు. ప్రాసెస్ మొత్తం చెల్లుబాటు అయ్యే ఇమె-యిల్ మరియు మొబైల్ నంబర్ను నిర్వహించడం మరియు అందించిన మొత్తం సమాచారం అభ్యర్థి ఆధారాలతో ఖచ్చితంగా సరిపోలుతుందని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం. తప్పుడు సమాచారం అందించినట్లయితే ఏదైనా అభ్యర్థిత్వాన్ని రద్దు చేసే హక్కు సింబయోసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కు ఉంది.

48 సంవత్సరాలకు పైగా విశిష్ట వారసత్వంతో, పూణేలోని సింబయాసిస్ లా స్కూల్, భారతదేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక న్యాయ సంస్థలలో ఒకటిగా నిలుస్తోంది. ఎన్ఐఆర్ ఎఫ్ ద్వారా టాప్ ఐదు లా స్కూల్స్ స్థిరంగా ర్యాంక్ పొంది, విద్యాపరమైన నైపుణ్యం, వినూత్న బోధన మరియు న్యాయ వృత్తిలో మరియు అంతకు మించి నాయకత్వం కోసం విద్యార్థులను సిద్ధం చేసే అధిక-ప్రభావ న్యాయ విద్య పట్ల దాని నిబద్ధతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఎస్ ఎల్ ఎస్ నోయిడా ఢిల్లీ- ఎన్ సిఆర్ లోని కోర్టులు మరియు న్యాయ సంస్థలకు సాటిలేని అనుభవాన్ని అందిస్తుంది, అయితే ఎస్ ఎల్ ఎస్ హైదరాబాద్ చట్టాన్ని సాంకేతికత మరియు ఆవిష్కరణలతో అనుసంధానిస్తుంది. %ాూా% నాగ్పూర్ మధ్య భారతదేశంలో సమ్మిళిత, సామాజికంగా నడిచే న్యాయ విద్యపై దృష్టి పెడుతుంది. వారు దేశవ్యాప్తంగా నైతిక, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న న్యాయ నిపుణులను రూపొందిస్తారు.

స్లాట్ 2026 గురించి మరిన్ని వివరాల కోసం మరియు మీ రిజిస్ట్రేషన్ ప్రారంభించడానికి, సందర్శించండి: https://www.slat-test.org/

సూర్య
www.suryaa.com

# ఏరోబిక్ వ్యాయామాలతో "అల్జీమర్స్" తగ్గుతుందా?

శ్రమ అనుకోకుండా నిత్యం కాసింత ఒళ్లు వంచితే, భవిష్యత్తులో అల్జీమర్స్ వ్యాధి బారినపడకుండా రక్షణ పొందొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధితో ముడిపడ్డ సూచికలను తగ్గించడంలో ఏరోబిక్ వ్యాయామాలు బాగా సాయపడతాయంటున్నారు. అల్జీమర్స్పై పోరులో ఇది కొత్త ఆశలను చిగురింపజేస్తోందని, శారీరక వ్యాయామాలు ఆరోగ్యకరమైన కణాలను సంరక్షించడమే కాకుండా వయసు మీద పడ్డాక మెదడులో సమతౌల్యతను కాపాడటానికి సాయపడతాయని వివరిస్తున్నారు. ఈ క్రమంలో అల్జీమర్స్ అంటే ఏమిటి? ఏరోబిక్ వ్యాయామం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!

**ఏమిటీ అల్జీమర్స్?:**

అల్జీమర్స్ అనేది నాడీ క్షీణత రుగ్మతని, దీని బాధితులు క్రమంగా జ్ఞాపకశక్తిని, ఆలోచన, నేర్చుకునే సామర్థ్యాన్ని, నిర్వాహణ నైపుణ్యాలను కోల్పోతారని నిపుణులు చెబుతున్నారు. దీనికి చికిత్స లేదని, కొన్ని రకాల మందులతో వ్యాధి లక్షణాలను అదుపులో ఉంచుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా శారీరక వ్యాయామాలు, విషయగ్రహణ సామర్థ్యంలో క్షీణతను తగ్గిస్తాయని తెలిపారు. అయితే కణ స్థాయిలో ఈ రక్షణాత్మక ప్రభావానికి దోహదపడుతున్న అంశాలు అంతుచిక్కకుండా ఉంటాయని వివరించారు. అల్జీమర్స్ నివారణ వ్యూహాల్లో ఏరోబిక్ వ్యాయామాలు ముఖ్యపాత్ర పోషించే అవకాశం కనిపిస్తోందని సూచిస్తున్నారు.

**ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి?:**

అల్జీమర్స్ వ్యాధి బారిన పడినవారు తమ స్వంత కుటుంబ సభ్యుల పేర్లను సైతం మరిచిపోతారని నిపుణులు చెబుతున్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను, భోజనం చేసిన విషయం, బయటికి వెళ్లినప్పుడు ఇంటికి వెళ్లే దారిని మరిచిపోవడం లాంటివన్నీ అల్జీమర్స్ తెచ్చిపెట్టే పెను సమస్యలే అని వివరించారు. ఈ వ్యాధి బారినపడినవారిలో శ్రద్ధ, ఏకాగ్రత సైతం తగ్గిపోతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా తీవ్ర మతిమరుపును తెచ్చిపెట్టే



డిమెన్షియా రకాల్లో అల్జీమర్స్ ఒకటని తెలిపారు. అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధి చెందుతున్న కొద్దీ, జ్ఞాపకశక్తి సమస్యలు తీవ్రమవుతాయని %అస్త్రం.బన% అధ్యయనంలో పేర్కొంది.

**ఇలా చేస్తే మేలు :**

రోజు క్రమం తప్పకుండా ఏరోబిక్ వ్యాయామాలు చేయడం వల్ల అల్జీమర్స్ను నివారించవచ్చని లేదా అది తీవ్రం కాకుండా అడ్డుకోవడానికి వీలు కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా వయోధికుల కోసం ప్రత్యేకంగా వ్యాయామ కార్యక్రమాల రూపకల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొంటున్నారు. అల్జీమర్స్ వ్యాధి ప్రారంభంలో ఏరోబిక్ వ్యాయామం క్రియాత్మక సామర్థ్యంలో ప్రయోజనాలతో ముడిపడి ఉంటుందని, కార్డియోరెస్పిరేటరీ ఫిట్నెస్లో వ్యాయామ సంబంధిత



లాభాలు మెరుగైన జ్ఞాపకశక్తి పనితీరు తగ్గిన హిప్పోకాంపల్ క్షీణతతో ముడిపడి ఉన్నాయని %చీఫ్ఱశీఖశ్రీ  ాఱఎత్ఖుతీఎ శీట వీవసఱఎఱఅవ% అధ్యయనంలో పేర్కొంది.

**ఏరోబిక్ వ్యాయామం అంటే :**

ఏరోబిక్ వ్యాయామం అంటే ఆక్సిజన్తో కూడినదని నిపుణులు చెబుతున్నారు. ఈ తరహా వ్యాయామాల్లో కాళ్లు, చేతులు, నడుము, కటి భాగంలోని భారీ కండరాలను పదేపదే, లయబద్ధంగా కదిలించాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల శ్వాస రేటు, రక్తంలో ఆక్సిజన్ పరిమాణం పెరుగుతుందంటున్నారు. ఆ సమయంలో గుండె కొట్టుకునే రేటు, గరిష్ఠ సామర్థ్యంతో పోలిస్తే 60-90 శాతాన్ని తాకుతుందని, దీనివల్ల కండరాలకు రక్తప్రవాహం, ఆక్సిజన్ సరఫరా పెరుగుతుందని వివరించారు. కార్బన్డై ఆక్సైడ్, ల్యాక్టిక్ ఆమ్లం వంటి వ్యర్థాలను వెలుపలికి పంపడానికి వీలవుతుందని తెలిపారు.

**ఏరోబిక్ వ్యాయామంతో పాటు ఆహారం :**

**చక్కటి ఆహారం :**

ఆరోగ్యకరంగా ఉండటానికి తాజా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, కూరగాయలు, మాంసకృతులు వంటివి రోజువారీ ఆహారంలో తీసుకోవడం



వల్ల అల్జీమర్స్ సమస్యను నివారించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**పొగ తాగవద్దు :**

ధూమపానం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని అందరికీ తెలిసిన విషయమే! ఇలాంటి సమస్యల్లో అల్జీమర్స్ ఒకటని నిపుణులు చెబుతున్నారు. ధూమపానం చేసే వారికి అల్జీమర్స్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని పలు నివేదికల్లో వెల్లడైంది. ఎందుకంటే ఈ అలవాటు అనేది మెదడుకు అవసరమైన ఆక్సిజన్, పోషకాల సరఫరాను పరిమితం చేస్తుందని వివరించారు.

**ధూమపానం, మద్యం సేవించడం**

మద్యం తగ్గించాల్సిందే : ఆల్కహాల్ మెదడును స్వల్పకాలంలో చాలా త్వరగా ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది కాలక్రమేణా మెదడుకు హాని కలిగిస్తుందని పేర్కొంటున్నారు.



# కొలెస్ట్రాల్ పెరిగితే మోకాళ్లలో కూడా నొప్పి వస్తుందా?



అధిక కొలెస్ట్రాల్ శరీరంలో వివిధ నొప్పులను కలిగిస్తుంది. అయితే కొన్ని సమస్యలను ఎదురైనప్పుడు వైద్యుడిని కచ్చితంగా సంప్రదించాలని సూచిస్తున్నారు.

కొలెస్ట్రాల్ పెరగడం వల్ల ధమనులలో ఫలకాలు ఏర్పడటం ప్రారంభమవుతుంది. ఇది రక్త ప్రవాహానికి ఆటంకం కలిగిస్తుంది. దీనివల్ల ఛాతీలో ఒత్తిడి లేదా మంట అనుభూతి కలుగుతుంది. ఇది గుండెపోటుకు ప్రారంభ సంకేతం కావచ్చు.

అధిక కొలెస్ట్రాల్ రక్త ప్రవాహాన్ని తగ్గిస్తుంది. దీని వలన కాళ్లల్లో నొప్పి వస్తుంది. బరువు పెరిగి వాపు వస్తాయి. ఇది పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ లక్షణం కావచ్చు. కాళ్లలో తిమ్మిరి లేదా చల్లగా అనిపించవచ్చు.

కొలెస్ట్రాల్ కారణంగా గుండెకు వెళ్లే రక్త నాళాలు కుంచించుకుపోవచ్చు. దీనివల్ల నొప్పి ఛాతీలోనే కాకుండా మెడ, దవడ వరకు వ్యాపిస్తుంది. ఆ సమయంలో నొప్పి అకస్మాత్తుగా, ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించవచ్చు.

కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల మెదడుకు రక్త ప్రసరణ సరిగ్గా





జరగకపోవచ్చు. దీనివల్ల తరచుగా తీవ్రమైన తలనొప్పి లేదా మైగ్రేన్ వంటి సమస్యలు రావచ్చు. ఇది స్ట్రోక్ ప్రమాదానికి కూడా సంకేతం కావచ్చు.

వీపుపై భాగంలో నొప్పి కొన్నిసార్లు గుండె సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు. కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. దీనివల్ల నొప్పి భుజాలు, వీపు వరకు వ్యాపిస్తుంది. ఈ నొప్పి నిరంతరం ఉంటే పరీక్షలు అవసరం.

అధిక కొలెస్ట్రాల్ కారణంగా రక్తం సరైన విధంగా చేతులకు చేరదు. దీనివల్ల చేతులలో నొప్పి, బలహీనత, తిమ్మిరి ఏర్పడవచ్చు. ఇది గుండెకు వెళ్లే ధమనులలో అడ్డంకి ఏర్పడటానికి సంకేతం కావచ్చు.

సూర్య



# థాయ్ -కంబోడియా సరిహద్దులో యుద్ధ భయాల ప్రీహ్ విహార్

**థాయ్ లాండ్, కంబోడియా మధ్య చాలా కాలంగా సున్నితంగా ఉన్న సరిహద్దు వివాదం ఇప్పుడు పూర్తి స్థాయి యుద్ధంగా మారింది. దశాబ్దాలుగా దౌత్యపరంగా, చట్టపరంగా సాగుతున్న ఈ సమస్య శుక్రవారం నాటికి భీకర పోరాటాలుగా మారి అమాయక ప్రజల ప్రాణాలను హరించి తీవ్ర మానవతా సంక్షోభానికి దారితీసింది. గత 24 గంటల్లో వివాదాస్పద సరిహద్దు ప్రాంతంలో భారీగా తూటాలు, రాకెట్ , వైమానిక దాడులు జరిగాయి.**

**ఈ కొత్త ఉద్రిక్తతకు ప్రధాన కారణం 11వ శతాబ్దానికి చెందిన ప్రీహ్ విహార్ హిందూ దేవాలయం. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం అయినప్పటికీ దీనిపై అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పులు కంబోడియాకు అనుకూలంగా ఉన్నప్పటికీ ఇది రెండు దేశాల తీవ్ర జాతీయవాద భావాలకు ప్రతీకగా నిరంతరం ఘర్షణలకు దారితీస్తోంది. ఆగ్నేయాసియాలో పరిష్కారం కాని ప్రాదేశిక వివాదాలు ఎంత త్వరగా అస్థిరతకు దారితీస్తాయో ఈ ఘటన మరోసారి ప్రపంచానికి గుర్తుచేసింది.**

థాయిలాండ్ సరిహద్దులో ఉన్న 900 సంవత్సరాల పురాతనమైన ప్రీహ్ విహార్ ఆలయం చుట్టూ ఉన్న వివాదాస్పద భూమిపై కంబోడియా సార్వభౌమాధికారం కలిగి ఉండాలని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది

"1962లో కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఆలయం కంబోడియా దేశానికి చెందినదని ప్రకటించింది, కానీ దాని చుట్టూ ఉన్న ప్రాంతంపై తీర్పు చెప్పలేదు. రెండు సంవత్సరాల క్రితం పోరాటం చెలరేగిన తర్వాత కంబోడియా ఈ తీర్పుపై స్పష్టత కోరింది" అని నివేదిక పేర్కొంది.

ఖైమర్ సామ్రాజ్య కాలంలో నిర్మించబడిన ప్రీహ్ విహార్, డాంగ్రెక్ పర్వతాలలోని ఒక కొండపై ఉంది . ఈ పురాతన ఆలయం సరిహద్దులోని అనేక ప్రాంతాలలో ఒకటి, ఇక్కడ థాయ్ మరియు కంబోడియా దళాల మధ్య అప్పుడప్పుడు తుపాకీ మరియు ఫిరంగి ఘర్షణలు చెలరేగాయి. రెండు దేశాలలో జాతీయవాదుల ఆగ్రహం రేకెత్తించిన పోరాటాలను ప్రారంభించడానికి ఇరు పక్షాలు మరొకరిని నిందించుకున్నాయి.

ఈ ప్రదేశంలో మొదటి ఆలయ నిర్మాణం 9వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమైందిబీ అప్పుడు మరియు తరువాతి శతాబ్దాలలో ఇది పర్వత దేవతలైన శిఖరేశ్వర మరియు భద్రేశ్వర రూపంలో శివునికి అంకితం చేయబడింది .



డాంగ్ రీక్ పర్వతం పైన ఉన్న ప్రీహ్ విహార్ ఆలయ ప్రాంగణంలో క్రోంగ్ పీలీ అనే బౌద్ధమత వేడుకకు హాజరు కావడానికి సన్యాసులు ఒక సైనికుడిని దాటి నడుస్తున్నారు.

అయితే, ఈ ఆలయం యొక్క తొలి భాగాలు 10వ శతాబ్దం ప్రారంభంలో కో కెర్ కాలం నాటివి, ఆ సమయంలో సామ్రాజ్య రాజధాని ఆ పేరుతో ఉన్న నగరంలో ఉండేది. నేడు, 10వ శతాబ్దం చివరి నాటి బాంటేయ్ శ్రీ శైలి యొక్క అంశాలను చూడవచ్చు, కానీ ఆలయంలో ఎక్కువ భాగం ఖైమర్ రాజులు సూర్యవర్మన్ %× (1002-%1050) మరియు సూర్యవర్మన్ 2 (1113%-%1150) పాలనలో నిర్మించబడింది.

ఈ ప్రాంతంలో హిందూ మతం క్షీణించిన నేపథ్యంలో, ఈ స్థలాన్ని బౌద్ధులు ఉపయోగించుకునేందుకు మార్చారు.

జూలై 7, 2008న, ప్రీహ్ విహార్ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా జాబితా చేయబడింది .

**హేగ్లోని ఇంటర్నేషనల్ ఏకగ్రీవ నిర్ణయంలో,**

థాయిలాండ్ "అక్కడ మోహరించిన థాయ్ సైనిక లేదా పోలీసు దళాలు లేదా ఇతర గార్డులు లేదా కీపర్లను ఆ భూభాగం నుండి ఉపసంహరించుకునే బాధ్యత కింద ఉంది" అని సోమవారం కోర్టు పేర్కొంది.

సూర్య

యునెస్కో వారసత్వ ప్రదేశం పక్కన ఉన్న సరిహద్దు భూమి యాజమాన్యంపై 2011 నుండి జరిగిన హింసలో కనీసం 28 మంది ప్రాణాలు కోల్పోయిన కంబోడియా మరియు థాయిలాండ్ మధ్య చాలా కాలంగా నలుగుతున్న సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి ఇది తాజా ప్రయత్నం .

గత సంవత్సరం, %×జజీ% రెండు దేశాలు ఆలయం చుట్టూ ఉన్న దళాలను ఉపసంహరించుకోవాలని తీర్పు ఇచ్చింది. కంబోడియా మరియు థాయిలాండ్ చివరికి జూలై 2012లో వివాదాస్పద జోన్ నుండి వందలాది మంది సైనికులను ఉపసంహరించుకున్నాయి, వారి స్థానంలో పోలీసులు మరియు భద్రతా దళాలను నియమించాయి.

2011 పోరాటంలో పదివేల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు, దీనితో కంబోడియా 1962 నాటి అసలు తీర్పు యొక్క వివరణ కోసం నెదర్లాండ్స్కు చెందిన ఐరాసశ్రీని కోరింది .

ఈ ఆలయ యాజమాన్యాన్ని కంబోడియాకు అప్పగించడాన్ని థాయిలాండ్ వివాదం చేయదు, కానీ ఇరుపక్షాలు ప్రక్కనే ఉన్న 4.6 చదరపు కిలోమీటర్ల భూమిపై వాదనలు వినిపించాయి. ఈ వివాదం యొక్క మూలాలు 1907లో ఫ్రెంచ్ వలస పాలనలో రూపొందించిన మ్యాప్లలో ఉన్నాయి .

1962లో, థాయిలాండ్ మరియు కంబోడియా మధ్య యాజమాన్య వివాదం తర్వాత, %×జజీ% ఆలయాన్ని కంబోడియాకు అప్పగించింది.

## సరిహద్దు వివాదం

థాయ్లాండ్, కంబోడియా మధ్య చాలా కాలంగా సున్నితంగా ఉన్న సరిహద్దు వివాదం ఇప్పుడు పూర్తి స్థాయి యుద్ధంగా మారింది. దశాబ్దాలుగా దౌత్యపరంగా, చట్టపరంగా సాగుతున్న ఈ సమస్య శుక్రవారం నాటికి భీకర పోరాటాలుగా మారి అమాయక ప్రజల ప్రాణాలను హరించి తీవ్ర మానవతా సంక్షోభానికి దారితీసింది. గత 24 గంటల్లో వివాదాస్పద సరిహద్దు ప్రాంతంలో భారీగా తూటాలు, రాకెట్ , వైమానిక దాడులు జరిగాయి. ఈ కొత్త ఉద్రిక్తతకు ప్రధాన కారణం 11వ శతాబ్దానికి చెందిన ప్రీహ్ విహార్ హిందూ దేవాలయం. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం అయినప్పటికీ దీనిపై అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పులు కంబోడియాకు అనుకూలంగా ఉన్నప్పటికీ ఇది రెండు దేశాల తీవ్ర జాతీయవాద భావాలకు ప్రతీకగా నిరంతరం ఘర్షణలకు దారితీస్తోంది. ఆగ్నేయాసియాలో పరిష్కారం కాని ప్రాదేశిక వివాదాలు ఎంత త్వరగా అస్థిరతకు దారితీస్తాయో ఈ ఘటన మరోసారి ప్రపంచానికి గుర్తుచేసింది.

## సంక్షోభానికి దారితీసిన ఘటనలు– భారీ ప్రాణనష్టం:

ఈ యుద్ధానికి తక్షణ కారణం 2025 జూలైలో జరిగిన కొన్ని వరుస సంఘటనలు. మే నెలలో ఒక కంబోడియా సైనికుడు సరిహద్దులో మరణించడంతో ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ఆ తర్వాత జూలై ప్రారంభంలో ల్యాండ్మైన్ పేలుళ్లలో ఐదుగురు థాయ్ సైనికులు గాయపడటంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. దీంతో థాయ్లాండ్ కంబోడియా నుండి తన రాయబారిని వెనక్కి పిలిపించుకొని కంబోడియా రాయబారిని బ్యాంకాక్ నుండి బహిష్కరించింది. ఈ దౌత్యపరమైన సంబంధాల తెగింపు, కొన్ని గంటల్లోనే సాయుధ పోరాటానికి దారితీసింది. గురువారం, జూలై 24న కంబోడియా దళాలు రాకెట్, ఫిరంగి దాడులను ప్రారంభించాయని, థాయ్లాండ్లోని సరిహద్దు ప్రావిన్సులోని పౌర ప్రాంతాలపై దాడి చేశాయని థాయ్ అధికారులు తెలిపారు. దీనికి ప్రతిస్పందనగా, థాయ్లాండ్ తన అత్యాధునిక ఎఫ్16 యుద్ధ విమానాలతో వివాదాస్పద దేవాలయం సమీపంలోని కంబోడియా సైనిక స్థావరాలపై వైమానిక దాడులు చేసింది. థాయ్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ కనీసం ఆరు సరిహద్దు ప్రాంతాలలో పోరాటం చెలరేగిందని ధృవీకరించారు. గత 24 గంటల యుద్ధంలో మరణాలు, గాయాల సంఖ్య భయంకరంగా ఉంది. శుక్రవారం జూలై 25 నాటికి థాయ్లాండ్లో మరణాల సంఖ్య కనీసం 15 మందికి పెరిగింది. వీరిలో అత్యధికంగా 14 మంది అమాయక పౌరులు ఒక సైనికుడు మరణించారు. థాయ్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ 46 మంది గాయపడినట్లు నివేదించింది, ఇందులో 15 మంది సైనికులు ఉన్నారు. కంబోడియా వైపు నుండి పూర్తి సమాచారం లేనప్పటికీ ఒడ్డార్ మీన్చెయ్ ప్రావిన్స్లోని కంబోడియా అధికారి జనరల్ ఖోవ్ లీ శుక్రవారం తెల్లవారుజామున టా మ్యూన్ థామ్ ఆలయం సమీపంలో తిరిగి ఘర్షణలు చెలరేగాయని గురువారం కనీసం నలుగురు పౌరులు గాయపడ్డారని తెలిపారు. ఈ యుద్ధం వల్ల లక్షలాది మంది ప్రజలు నిర్వాసితులుగా మారారు. థాయ్లాండ్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకారం నాలుగు సరిహద్దు ప్రావిన్స్ నుండి లక్ష మందికి పైగా ప్రజలు దాదాపు 300 తాత్కాలిక ఆశ్రయాలకు తరలించబడ్డారు. కంబోడియా మీడియా నివేదికల ప్రకారం ప్రీహ్ విహార్ ప్రావిన్స్ నుండి సుమారు 20,000 మంది నివాసితులు ఖాళీ చేయబడ్డారు. కంబోడియా సంస్కృతి లలిత కళల మంత్రిత్వ శాఖ, థాయ్ దాడుల వల్ల ప్రీహ్ విహార్ ఆలయానికి "తీవ్ర నష్టం" జరిగిందని పేర్కొనగా థాయ్లాండ్ పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోవడానికి కంబోడియా "సుదూర ఆయుధాలను" ఉపయోగించిందని వారి చర్యలను "అనాగరికమైనవి" అని అభివర్ణించింది.

## శతాబ్దాల నాటి చరిత్ర– నేటి ఘర్షణలకు మూలం :

ఈ సంఘర్షణకు మూలాలు కేవలం కొన్ని దశాబ్దాలవి కావు. వంద సంవత్సరాలకు పైగా ఉన్నాయి. వలసవాద కాలంలో సరిహద్దుల అస్పష్టమైన మ్యాపింగ్, ఆ తర్వాత స్వాతంత్ర్యం పొందిన తరువాత జాతీయ గుర్తింపు, ప్రాదేశిక సమగ్రత కోసం జరిగిన పోరాటాలతో ఈ సమస్య ముడిపడి ఉంది. అంతర్జాతీయ న్యాయస్థానం1962లో ప్రీహ్ విహార్ ఆలయం కంబోడియాకు చెందినదని స్పష్టమైన తీర్పును వెలువరించింది. 2013లో దాని చుట్టూ ఉన్న భూమికి సంబంధించి కూడా ఈ నిర్ణయాన్ని మరోసారి



ధృవీకరించింది. అయినప్పటికీ ఆలయం చుట్టూ ఉన్న విస్తృత సరిహద్దు ప్రాంతాల ఖచ్చితమైన విభజన ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ఈ అస్పష్టమైన సరిహద్దులు రెండు దేశాలలోనూ తీవ్రమైన జాతీయవాద భావాలను రెచ్చగొట్టాయి. దీంతో ప్రీహ్ విహార్ దేవాలయం కేవలం ఒక చారిత్రక కట్టడం కాకుండా, జాతీయ అహంకారానికి, సార్వభౌమాధికారానికి శక్తివంతమైన చిహ్నంగా మారింది. ఇది నిరంతరం ఘర్షణలకు కారణమవుతోంది. ప్రతిసారి యుద్ధం చెలరేగినప్పుడు ఇరు దేశాలు ఒకరిపై ఒకరు తమ సరిహద్దులను ఉల్లంఘించారని, తమ భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించారని తీవ్రంగా ఆరోపించుకుంటున్నాయి.

ప్రాంతీయ స్థిరత్వంపై ప్రభావం, అంతర్జాతీయ స్పందన ఈ యుద్ధం వల్ల జరిగే నష్టం కేవలం ప్రాణనష్టం, ప్రజల స్థానభ్రంశానికి మాత్రమే పరిమితం కాదు. ఇది ప్రాంతీయ స్థిరత్వంపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. థాయ్లాండ్, కంబోడియా రెండూ సభ్య దేశాలుగా ఉన్న ఆగ్నేయాసియా దేశాల సంఘం ఆసియాన్ తన సభ్య దేశాల మధ్య వివాదాలను మధ్యవర్తిత్వం వహించి, పరిష్కరించగల సామర్థ్యాన్ని ఇప్పుడు తీవ్రంగా పరీక్షించుకోవాల్సిన సమయం ఇది. జాతీయ గౌరవం, సార్వభౌమాధికారం వంటి విషయాలు లోతుగా పాతుకుపోయినప్పుడు ప్రాంతీయ దౌత్య యంత్రాంగాలు ఎంతవరకు పనిచేస్తాయనే ప్రశ్నకు ప్రస్తుత సంక్షోభం సమాధానం చెబుతోంది.

## ఆర్థిక ప్రభావం:

థాయ్లాండ్ సరిహద్దు క్రాసింగ్లను మూసివేయడం, కంబోడియా థాయ్ దిగుమతులపై ఆంక్షలు విధించడం వల్ల సరిహద్దు వాణిజ్యం తీవ్రంగా దెబ్బతింది. ఇది సరిహద్దు ప్రాంతాలలో నివసించే ప్రజల జీవనోపాధిపై నేరుగా ప్రభావం చూపుతోంది. యునైటెడ్ స్టేట్స్తో సహా అంతర్జాతీయ సమాజం తక్షణమే శత్రుత్వాలను నిలిపివేయాలని, శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలని ఇరు దేశాలను గట్టిగా కోరుతోంది. వ్యూహాత్మకంగా ముఖ్యమైన ఈ ఆగ్నేయాసియా ప్రాంతంలో విస్తృత అస్థిరత తలెత్తే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి శుక్రవారం జూలై 25న అత్యవసర సమావేశాన్ని నిర్వహించనుంది. ప్రస్తుత ఆసియాన్ ఛైర్మన్ ఇప్పటికే కంబోడియా, థాయ్ నాయకులతో చర్చలు జరిపి శత్రుత్వాలను నిలిపివేయాలని కోరారు. థాయ్ తాత్కాలిక ప్రధాన మంత్రి సరిహద్దు పోరాటం "యుద్ధంగా మారవచ్చు" అని హెచ్చరించారు. ఇది పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తోంది.

## శాశ్వత శాంతికి మార్గం:

గత 24 గంటల సంఘటనలు ఈ దీర్ఘకాలిక వివాదానికి శాశ్వత పరిష్కారం ఎంత అవసరమో నొక్కి చెబుతున్నాయి. హింసను తక్షణమే అంతం చేయడం, పౌరులను రక్షించడం అనేది తక్షణ ప్రాధాన్యత. కానీ అంతకు మించి రెండు దేశాలు సమగ్రమైన అంతర్జాతీయంగా పర్యవేక్షించబడే ఖచ్చితమైన సరిహద్దు నిర్ణయ ప్రక్రియకు కట్టుబడి ఉండాలి. ఇప్పటికే ఉన్న అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పులను గౌరవిస్తూనే మిగిలిన అస్పష్టతలను పరస్పర గౌరవంతో చర్చల ద్వారా, రాజీ ధోరణితో పరిష్కరించుకోవాలి. ప్రీహ్ విహార్ దేవాలయం ఈ రెండు దేశాల భాగస్వామ్య గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలవాలే తప్ప ప్రాణాంతక సంఘర్షణకు ఒక ఘర్షణ ప్రాంతంగా కాకూడదు. ఈ లోతుగా పాతుకుపోయిన ప్రాదేశిక వివాదాలను పరిష్కరించడానికి కచ్చితమైన నిరంతర దౌత్య ప్రయత్నాలు జరగకపోతే థాయ్ కంబోడియా సరిహద్దు వెంబడి ఇలాంటి విషాదకర సంఘర్షణలు మళ్లీ మళ్లీ జరిగే ప్రమాదం ఉంది. ఇది కేవలం ఇరు దేశాలకే కాకుండా మొత్తం ఆగ్నేయాసియా ప్రాంతానికే స్థిరత్వాన్ని దెబ్బతీసే అంశం. శాంతి, సహకారం ద్వారానే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

జనక మోహన రావు దుంగ, 8247045230



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# "దేవకి నందన వాసుదేవుడు - యశోదా కృష్ణుడు"

దేవకి నందన (దేవకి కుమారుడు) మరియు వాసుదేవ పుత్ర (వాసుదేవుడి కుమారుడు) అని పిలువబడే శ్రీకృష్ణుడు హిందూ పురాణాలలో కేంద్ర వ్యక్తి. కృష్ణుడి కథ దైవిక ప్రేమ, ఉల్లాసం మరియు బోధనలతో కూడుకున్నది. మధురలో జన్మించిన ఆయన గోకులంలో యశోద మరియు నందులచే పెరిగారు. ఆయన జీవితం జన్మాష్టమి సందర్భంగా జరుపుకుంటారు. కృష్ణుడి జననం ప్రవచనం మరియు దైవిక జోక్యం యొక్క కథ. దేవకి మరియు వాసుదేవుడు కృష్ణుడి తల్లిదండ్రులు. యశోద మరియు నందుడు కృష్ణుడి పెంపకంలో కీలక పాత్ర పోషించారు. కృష్ణుడి జీవితం మానవ మరియు దైవిక అంశాల పరస్పర చర్యను సూచిస్తుంది. భగవద్గీతలో ఆయన బోధనలు కాలాతీతమైనవి. కృష్ణుడిని దేవుడు మరియు గురువుగా గౌరవిస్తారు. ఆయన బాల్య లీలలు ప్రియమైన కథలు. జన్మాష్టమి కృష్ణుడి జననాన్ని ఉత్సాహంగా జరుపుకుంటుంది. కృష్ణుడి ప్రాముఖ్యత హిందూ తత్వశాస్త్రం మరియు సంస్కృతిలో విస్తరించి ఉంది. ఆయన కథలు మహాభారతం వంటి హిందూ ఇతిహాసాలలో భాగం. కృష్ణుడి దైవిక స్వభావం ఒక ఇతివృత్తం అతని కథలు. యశోదకు కృష్ణుడిపై ఉన్న ప్రేమ భక్తికి చిహ్నం. కృష్ణుడి జీవితం విధి మరియు ఆటల సమతుల్యతను చూపుతుంది. అతని బోధనలు కర్మ, భక్తి వంటి యోగ మార్గాలపై మార్గనిర్దేశం చేస్తాయి. హిందూ సంప్రదాయంపై కృష్ణుడి ప్రభావం లోతైనది. ఆయన ప్రేమ మరియు ధర్మానికి చిహ్నం. కృష్ణుడి కథలను వివిధ రూపాల్లో చెప్పబడతాయి మరియు తిరిగి చెబుతారు. ఆయన జననం మానవ రూపంలో ఉన్న దైవిక వేడుక. జన్మాష్టమిని ఆచారాలు మరియు ఆనందంతో జరుపుకుంటారు. భక్తులతో కృష్ణుడి సంబంధం ప్రేమ మరియు భక్తి ద్వారా ఉంటుంది. ఆయన జీవిత సంఘటనలు హిందూ పురాణాలలో భాగం. కృష్ణుడి బోధనలు ధర్మాన్ని నొక్కి చెబుతాయి. కృష్ణుడి కథ పురాణాలు మరియు తత్వశాస్త్రం యొక్క మిశ్రమం.

**జననం మరియు ప్రారంభ జీవితం** : కృష్ణుడు మధురలోని జైలు గదిలో దేవకి మరియు వాసుదేవులకు జన్మించాడు. కృష్ణుడు కంసుడిని ఓడించే ప్రవచనం కంసుడిని చంపడానికి ప్రయత్నించడానికి దారితీసింది. వాసుదేవుడు కృష్ణుడిని రక్షించడానికి గోకులానికి తీసుకెళ్లాడు. యశోద మరియు నందులు కృష్ణుడిని గోకులంలో పెంచారు. కృష్ణుడి జననం అర్ధరాత్రి. వాసుదేవుడు కృష్ణుడితో యమునా నదిని దాటాడు. కృష్ణుడి ప్రారంభ జీవితం బృందావనం. అతని బాల్యం ఉల్లాసభరితమైన లీలలతో నిండి ఉండేది. కృష్ణుడి దైవత్వం కొన్నిసార్లు బయటపడేది. యశోదకు కృష్ణుడి దైవిక స్వభావం గురించి మొదట్లో తెలియదు. కృష్ణుడితో యశోదఎంతో ప్రేమగా ఉండేది. బృందావనంలో కృష్ణుడు స్నేహితులతో ఆడుకున్నాడు. అతని చిలిపి పనులు చిన్ననాటి కథలలో భాగంగా ఉండేవి. జంతువులతో కృష్ణుడి బంధం గుర్తించదగినది. అతను కాళియుడి వంటి జంతువులను మచ్చిక చేసుకున్నాడు. బృందావనంలో కృష్ణుడి కీర్తి పెరిగింది. అతని లీలలు ఉల్లాసభరితమైనవి మరియు దైవికమైనవి. కృష్ణుడి బాల్య కథలు హిందూ పురాణాలలో భాగం. యశోద కృష్ణుడిని ఉల్లాసంగా క్రమశిక్షణలో పెట్టింది. కృష్ణుడి ప్రారంభ జీవితం అతని తరువాతి పాత్రకు వేదికగా నిలిచింది. బృందావనంలో అతని కథలు జరుపుకుంటారు. కృష్ణుడి ప్రకృతితో సంబంధం అతని లీలలలో భాగం. అతని బాల్యం దైవిక మరియు మానవ లక్షణాలను చూపించింది. గోకులంలో కృష్ణుడి పెంపకం ముఖ్యమైనది.



**యశోద మరియు కృష్ణుడి బంధం** : కృష్ణుడి పట్ల యశోద ప్రేమ షరతులు లేనిది మరియు స్వచ్ఛమైనది. ఆమె తో కృష్ణుని బంధం ప్రేమ మరియు ఆటతో నిండి ఉంది. యశోద కొన్నిసార్లు కృష్ణుడిని అల్లరికి కోప్పడింది. యశోదతో కృష్ణుడి పరస్పర చర్యలు ప్రేమపూర్వకంగా తల్లి బిడ్డల మమకారం తో సంపూర్ణం గా ఉండేవి. యశోద కృష్ణుడి దైవిక స్వభావాన్ని క్షణాల్లో చూసింది. వారి సంబంధం భక్తురాలు మరియు దైవిక బంధాన్ని సూచిస్తుంది. కృష్ణుడి పట్ల యశోదకు ఉన్న శ్రద్ధ తల్లిలాంటిది. కృష్ణుడి లీలలు తరచుగా యశోదమ్మ తో ముడిపడి ఉన్నాయి. కృష్ణుడి పట్ల యశోదకు ఉన్న భక్తి లోతైనది. వారి కథలు హిందూ సంప్రదాయంలో భాగం. యశోద ప్రేమ అంచనాలు లేకుండా ఉండేది. యశోదతో కృష్ణుడి బంధం ప్రత్యేకమైనది. అనేక కృష్ణ కథలలో యశోద కనిపిస్తుంది. వారి సంబంధం ఉల్లాసభరితమైనది మరియు ప్రేమగలది. యశోదతో కృష్ణుడి బాల్యం చిరస్మరణీయమైనది. కృష్ణుడి కథలలో యశోద ప్రాముఖ్యత అత్యధికం ఉంది. వారి బంధం స్వచ్ఛమైన ప్రేమకు చిహ్నం. యశోదతో కృష్ణుడి పరస్పర చర్యలు దైవికమైనవి అయినప్పటికీ మానవీయమైనవి. కృష్ణుడి జీవితంలో యశోద పాత్ర చాలా ముఖ్యమైనది. వారి కథలు జన్మాష్టమిలో జరుపుకుంటారు. కృష్ణుడిపై యశోద ప్రేమ కలకాలం ఉంటుంది. వారి మధ్య బంధం గౌరవించబడుతుంది. యశోదమ్మ తో చిన్ని కృష్ణుడి లీలలు ప్రియమైనవి.

**బృందావనంలో కృష్ణుడి లీలలు :** బృందావనంలో కృష్ణుడి లీలలు ఉల్లాసభరితంగా మరియు దివ్యంగా ఉండేవి. అతను ఇళ్ల నుండి వెన్న దొంగిలించాడు. కృష్ణుడు గోపికలు మరియు స్నేహితులతో ఆడుకున్నాడు. అతని చిలిపి పనులు బృందావన కథలలో భాగంగా ఉన్నాయి. కృష్ణుడి లీలలు అతని దైవిక స్వభావాన్ని చూపించాయి. అతను గోవర్ధన కొండను ఎత్తాడు. గోపికలతో కృష్ణుడి పరస్పర చర్యలు లీలలలో భాగంగా ఉన్నాయి. బృందావనంలో అతని కథలు జరుపుకుంటారు

**కృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యత :** కృష్ణ జన్మాష్టమి కృష్ణుడి జన్మదినాన్ని జరుపుకుంటుంది. దీనిని భాద్ర ప దంలో కృష్ణ పక్ష ఎనిమిదవ రోజున జరుపుకుంటారు. ఈ పండుగ ఉపవాసం మరియు అర్ధరాత్రి పూజ ద్వారా గుర్తించబడుతుంది. భక్తులు భజనలు మరియు కృష్ణుడి స్తుతులు పాడతారు. హిందూ సంప్రదాయంలో జన్మాష్టమి ఒక ప్రధాన పండుగ. కృష్ణుడి జననం దైవిక జోక్యానికి సంబంధించిన కథ. ఈ పండుగ కృష్ణుడి జీవితం మరియు బోధనలను హైలైట్ చేస్తుంది. దహి హండి పోటీలు కొన్ని ప్రాంతాలలో వేడుకలలో భాగం. మధురలో కృష్ణుడి జననాన్ని స్మరిస్తారు. భక్తులు కృష్ణుడి విగ్రహాలను అలంకరిస్తారు. కృష్ణుడి జన్మ సమయంగా అర్ధరాత్రి ముఖ్యమైనది. దేవాలయాలలో జన్మాష్టమిని ఉత్సాహంగా జరుపుకుంటారు. కృష్ణుడి లీలలను తిరిగి ప్రదర్శిస్తారు. ఈ పండుగ ఆనందం మరియు భక్తిని సూచిస్తుంది. కృష్ణుడి బోధనలను గుర్తుంచుకుంటారు. జన్మాష్టమి ఆధ్యాత్మిక ప్రతిబింబం కోసం ఒక సమయం. భక్తులు అర్ధరాత్రి వరకు ఉపవాసం తో కృష్ణుడి కథలు వింటూ వేడుకలలో భాగం చేసుకుంటారు. ఈ పండుగ సమాజాలను ఒకచోట చేర్చుతుంది. జన్మాష్టమి కృష్ణుడి దైవిక స్వభావాన్ని హైలైట్ చేస్తుంది. హిందూ సంప్రదాయంపై కృష్ణుడి ప్రభావాన్ని జరుపుకుంటారు. ఈ పండుగలో అర్ధరాత్రి కృష్ణుడి జననం దైవిక ప్రేమకు చిహ్నం.అయితే జన్మాష్టమి ఆచారం ప్రాంతీయంగా మారుతుంది.

**వేడుకలు మరియు సంప్రదాయాలు :** జన్మాష్టమి వేడుకలలో అర్ధరాత్రి పూజలు ఉంటాయి. భక్తులు కృష్ణుడికి పూలు, స్వీట్లు సమర్పిస్తారు. భజనలు మరియు కీర్తనలు పాడతారు. ముంబై వంటి ప్రదేశాలలో దహి హండి ఒక ముఖ్యాంశం. కృష్ణుడి బాల్య కథలు వేడుకలలో భాగం. దేవాలయాలు కృష్ణుడి విగ్రహాలను అలంకరిస్తాయి. భక్తులు కృష్ణుడి కథలను చదువుతారు. జన్మాష్టమి ఒక సమాజ పండుగ. సాంప్రదాయ ఆహారాలు వేడుకలలో భాగం. కృష్ణుడి లీలలు నాటకీయంగా ఉంటాయి. పండుగ వాతావరణం ఆనందంగా ఉంటుంది. భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరిస్తారు. కృష్ణుడి జననాన్ని శంఖంతో ప్రకటిస్తారు. అర్ధరాత్రి వేడుకలు ముఖ్యమైనవి. అటు తర్వాత, భక్తులు ఉపవాసం విరమిస్తారు. లడ్డూలు వంటి స్వీట్లు నైవేద్యంగా పెడతారు. జన్మాష్టమి సంప్రదాయాలు ప్రాంతాలవారీగా మారుతూ ఉంటాయి. కృష్ణుడి బోధనలు ప్రతిబింబిస్తాయి. ప్రసాదం పంపిణీతో పండుగ ముగుస్తుంది. భక్తులు దేవాలయాలను సందర్శిస్తారు. కృష్ణుడి కథలు చెప్పబడతాయి.

**యశోద భక్తి** : కృష్ణుడి పట్ల యశోదమ్మ కు ఉన్న భక్తి తల్లి ప్రేమ. ఆమె కృష్ణుడిని జాగ్రత్తగా పెంచింది. యశోదకు కృష్ణుడితో ఉన్న బంధం మమకారం వత్యాల్యం లోతైనది. ఆమె ప్రేమ షరతులు లేనిది. యశోద కృష్ణుడి దైవిక స్వభావాన్ని చూసింది. ఆమె కృష్ణుడి బాల్య కథలలో భాగం. యశోద ప్రాముఖ్యత కృష్ణుడి లీలలలో ఉంది. ఆమె భక్తి స్వచ్ఛమైన ప్రేమను సూచిస్తుంది. యశోద కృష్ణుడిని సరదాగా క్రమశిక్షణ చేసింది. కృష్ణుడి జీవితంలో యశోద పాత్ర కీలకమైనది. కృష్ణుడితో ఆమె కథలు ప్రియమైనవి. కృష్ణుడితో యశోద బంధం ప్రత్యేకమైనది. అనేక కృష్ణ కథలలో యశోద కనిపిస్తుంది. వారి సంబంధం ఉల్లాసభరితమైనది మరియు ప్రేమగా ఉండేది. హిందూ సంప్రదాయంలో యశోద భక్తి ఒక చిహ్నం. యశోదతో కృష్ణుడి బాల్యం చిరస్మరణీయమైనది.వారి బంధం హిందూ పురాణాలలో గౌరవించబడుతుంది.

**కృష్ణుడి బోధనలు** : భగవద్గీతలో కృష్ణుడి బోధనలు కలకాలం ఉంటాయి. ఆయన కర్మ, భక్తి, జ్ఞాన యోగం గురించి మాట్లాడారు. కృష్ణుడు అనుబంధం లేకుండా కర్తవ్యాన్ని నొక్కి చెప్పాడు. ఆయన బోధనలు ధర్మంపై మార్గనిర్దేశం చేశాయి. కృష్ణుడు మహాభారతంలో అర్జునుడికి బోధించాడు. ఆయన మాటలు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం. కృష్ణుడి బోధనలు హిందూ తత్వశాస్త్రంలో భాగం. ఆయన ఆత్మ అమరత్వం గురించి మాట్లాడారు. కృష్ణుడు దేవుని పట్ల భక్తిని నొక్కి చెప్పాడు. ఆయన బోధనలు ఆధ్యాత్మిక అన్వేషకుల కోసం. కృష్ణుడు స్వీయ-సాక్షాత్కారానికి మార్గాలను చూపించాడు. గీతలోని ఆయన మాటలు గౌరవించబడతాయి. కృష్ణుడి బోధనలు విధి బాధ్యత మరియు ఆధ్యాత్మికతను సమతుల్యం చేస్తాయి. ఆయన నీతిమంతమైన జీవనంపై మార్గనిర్దేశం చేశాడు. కృష్ణుడి సందేశం సార్వత్రికమైనది. ఆయన బోధనలు ప్రపంచవ్యాప్తంగా అధ్యయనం చేయబడతాయి. కృష్ణుడు దేవుని సర్వవ్యాప్తి గురించి మాట్లాడాడు. ఆయన బోధనలు అంతర్గత శాంతికి దారితీస్తాయి.ముఖ్యంగా భగవద్గీతలో ఆయన చేసిన లోతైన బోధనలు మరియు ఉద్ధవ్గీత సూచనల కారణంగా హిందూ సంప్రదాయంలో శ్రీకృష్ణుడిని జగత్ గురువు గా పరిగణిస్తారు. భగవద్గీతలో కృష్ణుడి బోధనలు కాలాతీతమైనవి మరియు సార్వత్రికమైనవిగా పరిగణించబడతాయి, విధి (ధర్మం), భక్తి (భక్తి), జ్ఞానం (జ్ఞానం) మరియు యోగా మార్గాలపై మార్గనిర్దేశం చేస్తాయి.కృష్ణుడు జగత్ గురువుగా ఉండటానికి ముఖ్య **కారణాలు**

- భగవద్గీతలో సార్వత్రిక బోధనలు: భగవద్గీతలో అర్జునుడితో కృష్ణుడి సంభాషణ జీవితం, విధి మరియు ఆధ్యాత్మికతపై ప్రాథమిక ప్రశ్నలను ప్రస్తావిస్తుంది.
- వివిధ మార్గాలపై మార్గదర్శకత్వం: కృష్ణుడు కర్మ యోగం, భక్తి యోగం మరియు జ్ఞాన యోగం గురించి మాట్లాడాడు, అతని బోధనలను వివిధ అన్వేషకులకు వర్తింపజేసాడు.
- కాలాతీత జ్ఞానం: కృష్ణుడి సందేశాలు సమయం మరియు సంస్కృతిని అధిగమించి, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి.
- దైవికమైన కానీ సాపేక్షమైనవి: కృష్ణుడి జీవితం మరియు బోధనలు మానవ సాపేక్షతతో దైవత్వాన్ని సమతుల్యం చేస్తాయి.

**భగవద్గీత మరియు ఉద్ధగీత యొక్క ప్రాముఖ్యత**

- భగవద్గీత: కృష్ణుడి కర్తవ్యం మరియు ఆధ్యాత్మికతపై బోధనలతో కూడిన కీలకమైన హిందూ గ్రంథం.
- ఉద్ధవగీత: భాగవత పురాణంలో భాగం, భక్తి మరియు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని నొక్కి చెబుతుంది.

**సాంస్కృతిక ప్రభావం**

కృష్ణుడి కథలు హిందూ సంస్కృతిని లోతుగా ప్రభావితం చేస్తాయి. ఆయన లీలలు కళ, సాహిత్యంలో భాగం. కృష్ణుడి కథలు శాస్త్రీయ నృత్యాలలో ఉన్నాయి. జన్మాష్టమి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. కృష్ణుడి చిత్రం హిందూ కళలో ఉంది. ఆయన బోధనలు హిందూ తత్వశాస్త్రాన్ని ప్రభావితం చేస్తాయి. కృష్ణుడి కథలు వివిధ మాధ్యమాలలో చెప్పబడ్డాయి. భారతీయ సంస్కృతిపై ఆయన ప్రభావం ముఖ్యమైనది. కృష్ణుడి లీలలు నాటకీయంగా ఉంటాయి. ఆయన జననం ఒక సాంస్కృతిక వేడుక. కృష్ణుడి కథలు భక్తులను ఏకం చేస్తాయి. ఆయన బోధనలు హిందూ సంప్రదాయంలో భాగం. కృష్ణుడి ప్రభావం సంగీతం, నృత్యంలో ఉంటుంది. జన్మాష్టమి వేడుకలు సాంస్కృతిక గొప్పతనాన్ని చూపుతాయి. కృష్ణుడి కథలు సంస్కృతిలో అశాశ్వతమైనవి. ఆయన ప్రభావం పండుగలలో కనిపిస్తుంది. కృష్ణుడి చిత్రం దైవిక ప్రేమను సూచిస్తుంది.

**శ్రీకృష్ణుడి శాశ్వత ప్రాముఖ్యత :** హిందూ సంప్రదాయంలో కృష్ణుడి ప్రాముఖ్యత శాశ్వతమైనది. ఆయన కథలు దైవిక ప్రేమ మరియు ఆటను సూచిస్తాయి. భగవద్గీతలో కృష్ణుడి బోధనలు అశాశ్వతమైనవి. ఆయన విధి, యోగ మరియు భక్తి మార్గాల గురించి మాట్లాడారు. కృష్ణుడి జననాన్ని జన్మాష్టమిగా జరుపుకుంటారు. బృందావనంలో ఆయన లీలలు ప్రియమైన కథలు. యశోదతో కృష్ణుడి బంధం స్వచ్ఛమైన ప్రేమను సూచిస్తుంది. భక్తులతో ఆయన సంబంధం ప్రేమ మరియు భక్తి ద్వారా ఉంటుంది. కృష్ణుడి దైవత్వం ఆయన కథలలో ఒక ఇతివృత్తం. ఆయన జీవితంలో దైవిక మరియు మానవ లక్షణాలను చూపించాడు. హిందూ తత్వశాస్త్రంపై కృష్ణుడి ప్రభావం లోతైనది. ఆయన బోధనలు ధర్మం మరియు ఆధ్యాత్మికతపై మార్గనిర్దేశం చేస్తాయి. కృష్ణుడి కథలు హిందూ ఇతిహాసాలలో భాగం. ఆయన చిత్రం దైవిక ప్రేమ మరియు ఆనందాన్ని సూచిస్తుంది. కృష్ణుడి ప్రాముఖ్యత సంస్కృతి మరియు ఆధ్యాత్మికతను విస్తరించింది. ఆయన జనన కథ దైవిక జోక్యం. కృష్ణుడి జీవితం కర్తవ్యం మరియు ఆటల సమతుల్యతను చూపిస్తుంది. ఆయన బోధనలు ఆధ్యాత్మిక అన్వేషకుల కోసం. కృష్ణుడి కథలు ప్రపంచవ్యాప్తంగా భక్తులను ఏకం చేస్తాయి. జన్మాష్టమి కృష్ణుడి జననాన్ని ఉత్సాహంగా జరుపుకుంటుంది. కృష్ణుడి లీలలు హిందూ సిద్ధాంతంలో భాగం. యోగ మార్గాలపై ఆయన బోధనలు గుర్తించదగినవి. కృష్ణుడి దైవత్వం క్షణాల్లో వెల్లడైంది. యశోద కృష్ణుడి ప్రేమ కాలాతీతమైనది. కృష్ణుడి కథలు కళ మరియు సాహిత్యంలో ఉన్నాయి. భారతీయ సంస్కృతిపై ఆయన ప్రభావం గణనీయంగా ఉంది. కృష్ణుడి బోధనలు సార్వత్రిక సందేశాలు. ఆయన కథలు మంచి విజయాన్ని సూచిస్తాయి. ప్రకృతితో కృష్ణుడి బంధం లీలలో భాగం. ఆయన బాల్య కథలు ఎంతో విలువైనవి. మహాభారతంలో కృష్ణుడి పాత్ర కీలకం. గీతలో ఆయన బోధనలు గౌరవించబడతాయి. కృష్ణుడి ప్రాముఖ్యత భక్తి మరియు తత్వశాస్త్రంలో ఉంది. ఆయన కథలు ప్రపంచవ్యాప్తంగా చెప్పబడతాయి మరియు తిరిగి చెప్పబడతాయి. కృష్ణుడి చిత్రం హిందూ ఆరాధనలో ఉంది. ఆయన జననం దైవిక ఆనందానికి చిహ్నం. కృష్ణుడి బోధనలు అంతర్గత శాంతికి దారితీస్తాయి. ఆయన కథలు దైవిక ఉల్లాసాన్ని చూపుతాయి. కృష్ణుడి శాశ్వత ప్రాముఖ్యత హిందూ సంప్రదాయంలో ఉంది.భక్తి మార్గం విముక్తికి దారితీస్తుంది. కృష్ణుడి బోధనలు భక్తిని నొక్కి చెబుతాయి. భక్తి శాంతి, ఆనందం మరియు విముక్తిని తెస్తుంది. ప్రేమ మరియు భక్తి యోగం ద్వారా, ఒకరు దైవంతో కనెక్ట్ అవుతారు. కృష్ణుడి కథ భక్తి శక్తిని సూచిస్తుంది.

డా. ఈడ్పుగంటి పద్మజారాణి




కమెడియన్ ప్రవీణ్ తొలిసారి హీరోగా మారి చేసిన చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాతో అతను హీరోగా కూడా సక్సెస్ అందుకున్నాడా? ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి.

**కథ:**
పరమేష్(ప్రవీణ్) పరిస్థితుల కారణంగా నచ్చని జాబ్ చేస్తూ తన నలుగురు ఫ్రెండ్స్ తో కలిసి ఓ రూంలో నివసిస్తూ ఉంటాడు. ఏదో ఒక రకంగా రూ. 50 లక్షలు సంపాదించి సొంతంగా ఒక రెస్టారెంట్ పెట్టుకుని సెటిల్ అవ్వాలనేది అతని డ్రీమ్. అందుకోసం అతను చాలా ప్రయత్నాలు చేస్తాడు. చివరికి తన స్నేహితుల సలహా మేరకు యూట్యూబ్ లో ఘోస్ట్ వీడియోస్ చేయాలని డిసైడ్ అవుతాడు. ఈ క్రమంలో వాళ్ళ ఫస్ట్ వీడియో అనుకున్నట్టు రాదు.
దీంతో 2 వ వీడియో కోసం రియల్ లొకేషన్స్ కి వెళ్తారు. అక్కడ వీళ్ళకి ఒక పుస్తకం దొరుకుతుంది. అందులో తాంత్రిక విద్య గురించి క్లుప్తంగా ఉంటుంది. దాన్ని వాడి డబ్బులు సంపాదించాలి అని అనుకుంటారు. అలా చేస్తున్న టైంలో బక్కసూరి అలియాస్ బకాసురుడు(వైవా హర్ష) ఆత్మ బయటకి వస్తుంది. ఆ తర్వాత ఆ దెయ్యం వీళ్ళని చాలా ఇబ్బందులకు గుర్తి చేస్తుంది. మరి ఆ దెయ్యం బారి నుండి వీళ్ళు ఎలా తప్పించుకున్నారు? పరమేష్ సొంత రెస్టారెంట్ కల నెరవేరిందా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగిలిన సినిమా.

**విశ్లేషణ :**
దర్శకుడు శివకి ఇది తొలి చిత్రం అయినప్పటికీ చాలా వరకు బాగానే హ్యాండిల్ చేశాడు అని చెప్పాలి. ఫస్ట్ హాఫ్ లో అతి తక్కువ టైంలోనే మెయిన్ స్టోరీలోకి ఆడియన్స్ ను తీసుకెళ్లగలిగాడు. ఆ తర్వాత ఆడియన్స్ కథతో ట్రావెల్ అవ్వడం మొదలుపెడతారు. హీరో అతని ఫ్రెండ్స్ మాట విని చేసే పనులు ఫన్నీగా అనిపిస్తాయి. కొన్ని చోట్ల కామెడీ బాగానే వర్కౌట్ అయ్యింది. ఇంటర్వెల్ సీక్వెన్స్ కూడా బాగా డిజైన్ చేశారు. మొత్తానికి ఫస్ట్ హాఫ్ పాస్ మార్కులు వేయించుకోగలుగుతుంది. సెకండాఫ్ పై ఆసక్తి పెంచుతుంది. అయితే సెకండాఫ్ లో వచ్చే ఇన్ఫ్లుయెన్సర్స్ ట్రాక్ కొంత బోర్ కొట్టిస్తుంది. అలాగే లవ్ ట్రాక్స్ వంటివి కూడా కథకి స్పీడ్ బ్రేకర్స్ గా మారాయి అనే ఫీలింగ్ కలుగుతుంది. క్లైమాక్స్ ను కొంత ఎమోషనల్‌గా డీల్ చేశారు. అది ఎక్కడా ఫోర్స్డ్ గా ఏమీ అనిపించదు. కాకపోతే నిర్మాణ విలువలు ఆశించిన స్థాయిలో లేవు. దర్శకుడు శివలో టాలెంట్ ఉంది. కానీ నిర్మాత అతని విజన్ కు తగ్గ సహకారం అందించలేదు. ఈ సినిమాకి ప్రమోషన్స్ కూడా బాగా పూర్ అని చెప్పాలి. అసలు ఈ సినిమా వస్తున్నట్టు కూడా చాలా మందికి తెలీదు అంటే ప్రమోషన్స్ ఎంత వీక్ గా చేశారో అర్థం చేసుకోవచ్చు. చిన్న సినిమా యూనిట్లు చేసే తప్పులే ఇవి. కెమెరా వర్క్ కూడా సాదా సీదాగానే ఉంటుంది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సో సో.

**నటీనటుల విషయానికి వస్తే..**
ప్రవీణ్ హీరోగా మారాడు కదా అని.. అతని హీరోయిజం కోసం అనవసరమైన లిబర్టీస్ తీసుకోకపోవడం కొంత ప్లస్ అయ్యింది. అతను కూడా కామెడీ చేయడానికి ఇబ్బంది పడలేదు. కానీ లవ్ స్టోరీ ఇంకాస్త బాగా డిజైన్ చేసుకోవాల్సింది. మరోపక్క వైవా హర్ష పాత్రని కూడా బాగా డిజైన్ చేశారు. క్లైమాక్స్ లో ఇతని బ్యాక్ స్టోరీకి ప్రేక్షకులు ఎమోషనల్ అయినా ఆశ్చర్యపోనవసరం లేదు. కృష్ణ భగవాన్ చాలా కాలం తర్వాత తన మార్క్ కామెడీతో ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కానీ అది పూర్తి స్థాయిలో ఫలించలేదు. మిగిలిన నటీనటులు ఓకే.

**ప్లస్ పాయింట్స్ :** ఫస్ట్ హాఫ్, కామెడీ, ఇంట్రెస్టింగ్ స్టోరీ లైన్
**మైనస్ పాయింట్స్ :** ప్రొడక్షన్ వాల్యూస్, సినిమాటోగ్రఫీ

**మొత్తంగా** 'బకాసుర రెస్టారెంట్' ఇంట్రెస్టింగ్ గా మొదలై.. కొంచెం నవ్వించి.. ఆ తర్వాత లేని పోనీ సాగదీత వల్ల.. అప్పటివరకు డెవలప్ అయిన అంచనాలను డౌన్ చేసేస్తుంది. కానీ ఓటీటీలో అయితే ఒకసారి టైం పాస్ కి ట్రై చేసేలానే ఉంటుంది.

---




ప్రముఖ యంగ్ హీరో సత్యదేవ్  ఈ మధ్యకాలంలో భారీ పాపులారిటీ అందుకుంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ప్రతి సిరీస్, సినిమాతో ప్రతిభ చాటుతూ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ఇమేజ్ అందుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇక ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో రూపొందిన తాజా వెబ్ సిరీస్ 'అరేబియా కడలి'. ట్రైలర్ విడుదలైనప్పుడేాగచైతన్య 'తండేల్' మూవీతో ఎన్నో కంపారిజన్స్ వచ్చాయి. మరి అలాంటి సీరీస్ ఇప్పుడు ఎలా ఉంది? దర్శకుడు వివి సూర్య కుమార్ ఈ సీరీస్ లో ఏం చూపించారు? అనేది తెలియాలి అంటే సీరీస్ చూడాల్సిందే. ఆనంది  ప్రధాన పాత్రలో వచ్చిన ఈ సిరీస్ ఇప్పుడు ప్రముఖ ఓటీటీ ప్లాట్ఫామ్ అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

**కథ:** కథ విషయానికి వస్తే.. విశాఖలోని భీమిలి పట్నంలో మత్స్యవాడ, చేపలవాడ అనే గ్రామాల ప్రజల మధ్య ఎప్పటినుంచో గొడవలు ఉంటాయి. తీర ప్రాంత గ్రామాలైనప్పటికీ.. జెట్టీలు,చేపల వేటకు సరైన సదుపాయాలు కూడా ఉండవు. తిండి కోసం అలాగే అప్పులు తీర్చడానికి డబ్బు కావాలి.. ఆ డబ్బు కోసమే గుజరాత్ వలస వెళ్లి అక్కడ చేపలను వేటాడటం వృత్తిగా కొనసాగిస్తూ ఉంటారు. గుజరాత్ వలస వెళ్లడానికి ముందు పొరుగూరి అబ్బాయి బదిరి (సత్యదేవ్)తో తన కుమార్తె గంగ (ఆనంది) ప్రేమలో ఉంది అనే విషయం నానాజీ (కోట జయరాం)కి తెలుస్తుంది. చిన్నపాటి గొడవ కూడా అవుతుంది. ట్రైన్ లోనే ఇద్దరు గొడవపడడంతో పోలీసులు వారిని కిందకి దింపేస్తారు. అక్కడి నుండి వీళ్ళు గుజరాత్ ఎలా వెళ్లారు ? చేపలు వేటకు వెళ్లిన వాళ్ళు పాకిస్తాన్ జలాల్లో చిక్కుకుంటారు? అలా ఎలా చిక్కుకుంటారు? వాళ్లను ఇండియాకు తీసుకురావడానికి ఎవరు, ఎటువంటి ప్రయత్నాలు చేశారు? చివరకు ఏమైంది ? అనేది ఈ సిరీస్ చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ:**
ఇక ఈ సిరీస్ ఎలా ఉంది అనే విషయానికి వస్తే.. ఈ సీరీస్ చూస్తున్నంత సేపు మనకు నాగచైతన్య తండేల్ మూవీ కళ్ళ ముందు మెదులుతుంది. రెండింటిలో కూడా సేమ్ పాయింట్. రెండు కథలు, సన్నివేశాల మధ్య అంత తేడా కూడా ఉండదు. అందుకే అటు తండేల్ సినిమాను ఇటు అరేబియా కడలి సీరీస్ ని కంపేర్ చేయకుండా ఉండలేం. వాస్తవానికి ఈ సిరీస్ ను తండేల్ సినిమా అప్పుడే రిలీజ్ చేయాల్సి ఉంది. కానీ రెండింటిలోనూ ఒకటే స్టోరీ కావడం.. పైగా ఆ మూవీ మొదట రావడంతో కొద్దిరోజులు ఈ సీరీస్ ని వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు స్టోరీలో కొంచెం మార్పులు చేసి రిలీజ్ చేశారు. కథలో కొత్తదనం ఏమీ లేదు. తండేల్ మూవీలో రెండు దేశాల మధ్య వైరం ఉన్నట్టు చూపిస్తే.. ఇక్కడ దేశాలతో పాటు రెండు గ్రామాల మధ్య కూడా వైరం ఉన్నట్లు చూపించారు.. కథనం కూడా స్లోగా ఉండడం ఈ సీరీస్ కి మైనస్ గా మారింది. ఇక డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి కథలో చేసిన మార్పులు కొంతవరకు పర్లేదు అనిపించాయని చెప్పవచ్చు.

**నటీనటుల పర్ఫామెన్స్..**
సత్యదేవ్ నటన బాగుంది. విశాఖ నుంచి వచ్చిన వ్యక్తి కావడంతో ఆ యాసను ఈయన బాగా పట్టుకున్నారు. కథా నేపథ్యం ప్రేక్షకులకు చేరువ కావడంలో కూడా ఈ యాస బాగా వర్కౌట్ అయ్యింది. గంగా పాత్రలో ఆనంది కూడా ఒదిగిపోయింది. కోర్ట్ మూవీ హీరో హర్ష్ రోషన్, వంశీకృష్ణ నాజర్ ఇలా ఎవరికి వారు తమ పాత్రల పరిధి మేరకు చేసి మెప్పించారు.
మొత్తంగా కమర్షియాల్టీకి దూరంగా.. రియాల్టీకి దగ్గరగా తీసిన వెబ్ సిరీస్ అరేబియా కడలి. కథలో కొత్తదనం ఆశిస్తే నిరాశ తప్ప ఏమి మిగలదు. తండేల్ కి మరో వెర్షన్ అని చెప్పవచ్చు. ఇక్కడ నటుడిగా సత్యదేవ్ బెస్ట్ అనిపించారు. మనసుకు కదిలించే సన్నివేశాలు కూడా ఈ సిరీస్ లో ఉన్నాయి. కాబట్టి ఈ వెబ్ సిరీస్ ని ఒకసారి ఎటువంటి బోర్ లేకుండా చూడవచ్చని చూసిన ఆడియన్స్ కూడా చెబుతున్నారు. మొత్తానికి అయితే ఈ సీరీస్ తండేల్ మూవీకి తక్కువే అని చెప్పవచ్చు.

---

# డిజిటల్ చెల్లింపుల  యూజర్లకు భీమ్ పేమెంట్ యాప్ ఉపయోగం 6 విధాలు

డిజిటల్ చెల్లింపులు నేడు కేవలం పెద్ద నగరాలకే పరిమితం కావడం లేదు. భారతదేశవ్యాప్తంగా మెట్రోల నుంచి మారుమూల గ్రామాల వరకు రోజువారీ జీవనంలో భాగంగా మారిపోయాయి. మరింత మంది ప్రజలు రోజువారీ అవసరాల కోసం పేమెంట్ యాప్లను వినియోగిస్తున్న నేపథ్యంలో డిజిటల్గా నిధుల నిర్వహణ తీరుతెన్నులు మారుతున్నాయి. కేవలం డబ్బు పంపించడం, అందుకోవడం మాత్రమే కాకుండా ఖర్చులను ట్రాక్ చేసుకునేందుకు, బిల్లుల విషయంలో అప్డేటెడ్గా ఉండేందుకు, సులభతరంగా, ఆత్మవిశ్వాసంతో పూర్తి సమాచారంతో తగిన ఆర్థిక నిర్ణయాలు తీసుకునేందుకు తోడ్పడే సాధనాలు అవసరమవుతాయి.

**భీమ్ పేమెంట్స్ యాప్ని ఉపయోగించి యూజర్లు ఆర్థిక స్వాతంత్ర్యం దిశగా అర్థవంతమైన అడుగులు వేసేందుకు తోడ్పడే ఆరు మార్గాలు ఇవిగో:**

**1. మీకు తెలిసిన భాషలోనే చెల్లింపులు చేయడం**
భీమ్పేమెంట్స్ యాప్ హిందీ, మరాఠీ, బెంగాలీ, తమిళం, ఒడియాలాంటి 15 భారతీయ భాషలను సపోర్ట్ చేస్తుంది. తమకు నచ్చిన భాషలో యాప్ను ఉపయోగించేందుకు, లావాదేవీలు నిర్వహించేందుకు ఈ విధానం సహాయకరంగా ఉంటుంది. ముఖ్యంగా దుకాణదారులు, సీనియర్ సిటిజన్లు, లేదా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో తొలిసారిగా ఉపయోగిస్తున్న యూజర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. తెలిసిన భాషలో కమ్యూనికేట్ చేసేలా యాప్ ఉండటం వల్ల నమ్మకంగా, నిశ్చింతగా ఉంటుంది. తద్వారా డిజిటల్ లావాదేవీల నిర్వహణనేది భయపెట్టేదిగా ఉండదు.

**2. ఇంటర్నెట్ కనెక్టివిటీ బలహీనంగా ఉన్నా లావాదేవీలు నిర్వహించవచ్చు**
ఇంటర్నెట్ అంతగా లేని లేదా అస్థిరంగా ఉండే ప్రాంతాల్లో కూడా పని చేసేలా ఈ యాప్ రూపొందింది. దీనితో గ్రామీణ ప్రాంతాల్లోని వారితో పాటు తరచుగా నెట్వర్క్ సమస్యలు ఎదుర్కొనే వారికి కూడా ఇది అనువైనదిగా ఉంటుంది. స్థానిక మార్కెట్లో కావచ్చు లేదా రోజువారీ వ్యాపార పని వేళ్లలో కావచ్చు ఎప్పుడైనా సరే ముఖ్యమైన పేమెంట్స్ పూర్తయ్యేలా ఇది సహాయకరంగా ఉంటుంది.

**3. వ్యయాలను సులువుగా ట్రాక్ చేసుకోవడం, నిర్వహించుకోవడం**
భీమ్ పేమెంట్స్ యాప్లో స్పెండ్స్ అనలిటిక్స్లాంటి ఫీచర్లు ఉన్నాయి. దేనిపై ఖర్చు పెడుతున్నామనే వివరాలను యూజర్లు నెలవారీగా చూసుకునేందుకు ఇది సింపుల్ వ్యూ అందిస్తుంది. స్ప్లిట్ ఎక్స్పెన్సెస్ ఆప్షన్ను ఉపయోగించి ఖర్చులను తమ స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో సులువుగా పంచుకోవచ్చు. రూమ్మేట్స్తో ఉన్నప్పుడు, కలిసి ప్రయాణాలు చేస్తున్నప్పుడు లేదా, నిత్యావసరాలను కలిసి తీసుకుంటున్నప్పుడు, ప్రత్యేకంగా మాన్యువల్గా ట్రాక్ చేయాల్సిన అవసరం లేకుండా ఖర్చులను షేర్ చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది.

**4. ఒకే చోట కుటుంబపు ఖర్చుల వివరాలు**
ఫ్యామిలీ మోడ్ ద్వారా కుటుంబ సభ్యులను యూజర్లు ఇందులో చేర్చుకోవచ్చు. వారికి నిర్దిష్ట చెల్లింపులను అసైన్ చేయొచ్చు. అలాగే ఉమ్మడి ఖర్చులను వీక్షించవచ్చు. బిల్లులను పర్యవేక్షించుకునే జంట కావచ్చు లేదా కుటుంబ ఖర్చులను చూసుకుంటున్న తోబుట్టువులు కావచ్చు, ఈ ఫీచరు వల్ల అందరికీ ఖర్చుల గురించి తెలుస్తుంది. ఒక పద్ధతిని అలవర్చుకునేందుకు తోడ్పడుతుంది.

**5. నియంత్రణను కోల్పోకుండానే, చెల్లింపులు జరపడంలో నమ్మకమైన వ్యక్తులకు వీలు కల్పించడం**
యూపీఐ సర్కిల్ ఫీచర్ అనేది, తమ తరఫున చెల్లింపులు జరిపేలా మరొక వ్యక్తికి అనుమతినిచ్చేందుకు,తద్వారా విశ్వసనీయమైన వ్యక్తుల నెట్వర్క్ను రూపొందించుకునేందుకు ఉపయోగపడతుంది. ఈ విధానంలో ప్రతి లావాదేవీకి ప్రైమరీ యూజరు ఆమోదముద్ర అవసరమవుతుంది. ప్రధానంగా సంరక్షకులపై




ఆధారపడే పెద్ద వారికి లేక తాము సొంతంగా పర్యవేక్షించుకుంటూనే, నిత్యావసరాలు, యుటిలిటీ బిల్లుల్లాంటి రోజువారీ చెల్లింపుల బాధ్యతలను తమ పిల్లలకు అప్పగించే బిజీ పేరెంట్స్కి ఇది ఉపయోగకరంగా ఉంటుంది.

**6. ముఖ్యమైన ఆర్థిక టాస్కుల విషయంలో రిమైండర్లు**
యాక్షన్ నీడెడ్ సెక్షన్ అనేది పెండింగ్ బిల్లులు, 'లో బ్యాలెన్స్' అలర్టులు లేదా యూపీఐ లైట్ యాక్టివేషన్లాంటి అంశాలను గుర్తు చేసే విధంగా ఉంటుంది. ముఖ్యమైన చెల్లింపులను మర్చిపోయే రిస్కులను తగ్గిస్తూ, ప్రతి దాన్నీ మాన్యువల్గా ట్రాక్ చేసుకోవాల్సిన బాదరబందీ లేకుండా యూజర్లు ఎప్పటికప్పుడు అప్డేటెడ్గా ఉండేలా ఇది సున్నితంగా అలర్ట్ చేస్తుంది. నెలవారీ ఖర్చులను సులభతరంగా నిర్వహించుకునేందుకు వీలుగా, ఎలాంటి అదనపు చార్జీలు లేదా హిడెన్ ఫీజుల్లాంటి బాదరబందీ లేకుండా విద్యుత్, నీరు, ఇతరత్రా యుటిలిటీ బిల్లులను యూజర్లు నేరుగా యాప్ ద్వారా చెల్లించవచ్చు.
డిజిటల్ ఎకానమీ విస్తృతి పెరుగుతున్న నేపథ్యంలో స్వతంత్రంగా డబ్బు నిర్వహించుకోవడానికి సంబంధించి సరళమైన, విశ్వసనీయమైన సాధనాలు అందుబాటులో ఉండటం చాలా ముఖ్యం. ఇలాంటి ఫీచర్లే ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించే దిశగా భారతదేశవ్యాప్తంగా యూజర్లు ముందడుగు వేసేందుకు తోడ్పడుతున్నాయి.



# 10.8.2025 నుంచి 16.8.2025 వరకు

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)

## మేషరాశి



అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు
కృతిక 1వ పాదము

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా లాభ చంద్ర సంచారముచే ఎదురు చూస్తున్న వర్తమానాలు దూర ప్రదేశాల నుంచి అందుకుంటారు సంతానముతో అనుబంధము అనుకూలత, ఒక వార్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. సృజనాత్మకత పెరుగుతుంది, షాపింగులు విందు వినోదాలు, మంచి ఖర్చులు ఆనందాన్ని ఇస్తాయి. సంతానం నుంచి బహుమతులు అందుకుంటారు, గృహ వాహన, తల్లి ఆరోగ్యం, వ్యవసాయ సంబంధం అంశాలు కొంత అసౌకర్యం, మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు విద్య మీద దృష్టి అవసరం. వారం మధ్యలో అనవసర ఖర్చులు, వాగ్వాదములకు దూరంగా ఉండాలి. దీర్ఘకాలిక పెట్టుబడుల కొరకు ప్రయత్నాలు చేస్తారు. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యము తగదు, వారం చివరిలో, ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి. ప్రణాళికలని అమలు చేసుకుంటూ ముందుకు వెళతారుమాటలతో పనులు సాధించుకుంటారు. మరిన్ని మంచి ఫలితాల కొరకు ఆదిత్య హృదయ పారాయణ మంచిది.

## వృషభరాశి



కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు
మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలోనూతన వాహనాలు, గృహములు సంబంధించిన అంశముల మీద విస్తృతంగా దృష్టి సారిస్తారు. వృత్తిపరమైన విషయాల మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు గృహ వాతావరణం, వాహన సంబంధ విషయాలు కొంత అసౌకర్యంగా ఉంటుంది. ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన విషయాలలో, ముఖ్యంగా గవర్నమెంట్ సంబంధించిన పనులలో సామాన్య ఫలితాలు. గురువులు పెద్దలు ఆశీర్వచనాలు, ఉన్నత విద్య కొరకు విదేశీ ప్రయాణాలకి కొంత అవకాశములు. ఆర్థిక సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి, ముఖ్యంగా విదేశాలలో ఉండే తోబుట్టువులు, స్నేహితులు సహకారం కూడా అందుకుంటారు. వారం చివర్లో విద్యార్థులకు విద్యాసంబంధమైన విషయం మీద దృష్టి సారించాలి. వృత్తికి సంబంధమైన విషయాలలో ఆకస్మిక ఖర్చులు, ప్రయాణాలు చికాకులు ఇబ్బంది కలిగిస్తాయి. తల్లి ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. కొంత సంతాన సంబంధ ఖర్చులు పెరుగుతాయి, వాహనాల నడిపేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

## మిధునరాశి



మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు
పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభం బాధ్యతలు పెరుగుతాయి. సహకార లబ్ధి, ఆశించిన ఫలితాలు పొందుతారు ఆర్థిక అంశాలలో తగిన విధంగా ఆచి తూచి వ్యవహరించాలి గృహ వాతావరణంలో కుటుంబ సభ్యులతో, వృత్తికి సంబంధించిన విషయాలలో ప్రయాణాలకు అవకాశం. మాటలు విషయంలో కుటుంబ వ్యవహారాలలో, ఆర్థిక విషయాలు అనుకూలం, ఎంతగానో ఎదురు చూస్తున్న విషయాలలో దూర ప్రదేశము నుంచి ఆసక్తికరమైన సమాచారాన్ని అందుకుంటారు. కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. అలవాట్లకి కూడ దూరం మంచిది. ఆకస్మిక చికాకులు ఇబ్బంది పెట్టే విధానం. అనవసరమైన ఖర్చు. ఒత్తిడి, బంధు వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా శ్రమ అధికంగా ఉంటుంది, మరిన్ని మంచి ఫలితములు కొరకు గణేష్ ఆరాధన, దేవాలయ సందర్శన మంచిది

## కర్కాటక రాశి



పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు
ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారంప్రారంభంలో మానసిక ప్రశాంతతను పెంపొందించు కునేందుకు యోగా మెడిటేషన్ చేయాలి. ఆధ్యాత్మిక పెరుగుతుంది, దైవచింతన సంకల్పబలంతో అనుకున్నది సాధిస్తారు. జీవిత భాగస్వామి కుటుంబసభ్యులకి సహకారం, మీ ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం, ఆరోగ్యము తగిన శ్రద్ధ తీసుకోవాలి. చాలాకాలంగా ఎదురుచూస్తున్న ఆర్థిక విషయాలు, మైత్రి బంధాలు సామాన్యం. ఆర్థిక సంబంధమైన విషయాలలోవాగ్వాదాలలో, అనవసరమైన ఖర్చులకి దూరంగా ఉండాలి, వైరాగ్యాన్ని అధిగమించాలి. వృత్తిపరమైన విషయాల్లో తగిన శ్రద్ధ తీసుకొని ముందుకు వెళ్లాలి. విదేశీ వ్యవహారాలకు సంబంధించిన విషయాలలో ధన రాబడి, తండ్రి ఆరోగ్యం, ఆకస్మిక విషయాలు, విదేశీ వ్యవహారాలు, ఉన్నతవిద్య, వ్యాపార వ్యవహారాలు కొంత ఆందోళనను, అశాంతిని కలిగిస్తాయి. నిరాశ నిస్పృహాలను అధిగమించాలి, ఎదురుచూస్తున్న విషయాలలో సంతోషకరమైన వార్తలు అందుకుంటారు.

## సింహరాశి



మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు
ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలో మిత్రుల సపకారం, పేరు ప్రఖ్యాతలు పెరుగుతాయి. రోగ నిరోధక శక్తి, శత్రు రోగ రుణాల మీద విజయాన్ని సాధిస్తారు. ఆశించిన పనులలో విజయం, ఆర్థిక లాభం,ఆగుతూ వస్తున్న అనేకమైన మిశ్రమంగా పనులు ముందుకు వెళతాయి స్వార్ధ పరులకి దూరం ఉండాలి. మీ చుట్టూ ఉన్న సంఘంలో గుర్తింపు గౌరవం, ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన పనుల జరగడానికి సూచనలు. అనవసరమైన ఖర్చులు నియంత్రించుకోగలుగుతారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతారు. మీ మీద మీకు నమ్మకం, స్థిరమైన అభిప్రాయాలు. మధ్యలో వ్యాపార విస్తరణ స్నేహ సంబంధాలు బలపడతాయి, నూతన పరిచయాలు విందు వినోదాలు, భాగస్వామ్య వ్యవహారాలలో పెట్టుబడులకి ఆలోచనలు, జీవిత భాగస్వామితో నూతన ప్రదేశాలకి వెళ్ళడానికి అవకాశాలు. వారం మధ్యలో ప్రయాణాల్లో చికాకుల్ని, అధిగమించాలి. వృత్తి, సంతాన సంబంధమైన విషయాలు తో అధిక శ్రమ. తదుపరి సామాజిక సేవ లో పాల్గొనుట, పెద్దల ఆశీస్సులు.

## కన్యారాశి



ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు
చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో శ్రమతో వృత్తిని పుణ్యాలను పెంచుకుంటారు. ఆరోగ్యం సామాన్యము గా ఉంటుంది, ఇబ్బందిపెట్టే వ్యక్తులతో చికాకులు, కోర్టు వ్యవహారాలు, ఆర్థిక విషయాలు, పోటీలు సామాన్యము. రుణాలు చెల్లిస్తారు, సంతానమునకు అభివృద్ధి, ఆర్థిక విషయాల కోసం ఎక్కువ ఆలోచనలు చేస్తారు. తగిన గుర్తింపు గౌరవం. భాగస్వామి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మైత్రి బంధాలు బలపడతాయి. కంటి ఆరోగ్యం లో శ్రద్ధ తీసుకోవాలి, ఆహార నియమాలు పాటించాలి, ఆకస్మిక: విమర్శలకు, సోదర వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. మధ్యవర్తిత్వం పనికిరాదు. వారం చివరిలోవృత్తి సంబంధమైన విషయాలలో అధిక శ్రమతో ముందుకు వెళతారు. ఉన్నత స్థాయి వ్యక్తులతో మాటామంతి. ఆలోచనలు ఫలిస్తాయి, నూతన వృత్తులకు ప్రయత్నం చేసేవారికి మంచి అవకాశాలు. ప్రయాణాలకు అవకాశం,మరిన్ని మంచి ఫలితాలు కొరకు విష్ణు సహస్రనామ పారాయణ మంచిది

## తులారాశి



చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో విద్యార్థులకి అలక్ష్యము తగదు.. దూర ప్రయాణానికి, ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే వారికి విదేశీ అవకాశా ములు. సంతాన సంబంధ విషయాలలో, నూతన ఇన్వెస్ట్మెంట్స్ కొరకు ఆలోచనలు చేస్తారు, మానసిక ప్రశాంతత తక్కువ. శ్రమ అధికం. కంటి ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి, వృత్తికి సంబంధించిన విషయాలలో, భాగస్వామ్య వ్యవహా రాలలో ఉన్నత స్థాయి వ్యక్తుల యొక్క సహకారాన్ని ఆశి స్తారు. ఇతరుల సహకారాన్ని తీసుకునేటప్పుడు వైరాగ్య ధోరణిని వదిలేయాలి. తోబుట్టువులతో వైరికి దూరంగా ఉండాలి. ఆర్థికపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. వారము చివరిలో దూర ప్రదేశాల నుంచి సమాచారాలు కొంత అందుతుంది. ప్రయాణాలలో చికాకులు, అనవసర మైన వ్యయాలు, ఆశించిన అంశాలలో చాలా శ్రమ ఫలితా లు ఇస్తాయి. పౌరుషం పెరుగుతుంది ఆకస్మిక విషయాలు, ముఖ్యమైన అంశాలలో ఆలస్యాలు ఆటంకాలు, ఆరోగ్య విషయంలో శ్రద్ధ, మరిన్ని మంచి ఫలితాల కొరకు లలితా దేవిని ప్రార్థించట మేలు.

## వృశ్చిక రాశి



విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు
జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారంప్రారంభంలో గమనించగా మానసిక ప్రశాంతత కొంత తక్కువగా ఉంటుంది. గృహ వాహన రిపేర్ల కొరకు శ్రద్ధ. స్త్రీ సంతానం అభివృద్ధి విద్యార్థులు విద్య మీద దృష్టిని కేటాయించాలి. పురుష సంతానం మీద, వారి అలవాట్లు, అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టిని కేటాయించాలి ఉన్నత స్థాయి వ్యక్తులతో విభేదాలకు దూరంగా ఉండాలి. వారం మధ్యలో పందెములు, బెట్టింగులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. గవర్నమెంట్ పనులలో ఉన్నత స్థాయి అధికారులు రాజకీయ నాయకుల సహకారాన్ని కోరుకుంటారు. ఉన్నత విద్య కొరకు విదేశీయానానికి శ్రమ చేస్తారు. వారం చివరిలో పనులు కొంతవరకు ముందు కదులుతాయి. కుటుంబసభ్యుల, భాగస్వామి సహకారంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. వ్యాపారాన్ని సహకారంతో వృద్ధి చేసుకునే ఆలోచనలు. ప్రశాంతత తక్కువ, పెద్దల ఆరోగ్యశ్రద్ధ తీసుకుంటారు నూతన పరిచయాలు, వ్యాపార విస్తరణ, వీలైనంతవరకు అభిప్రాయ బేధాలకు దూరంగా ఉండాలి.

## ధనస్సు రాశి



మూలా 1,2,3,4 పాదములు -
పూర్వాషాడ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాడ 1వ పాదము

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా ప్రయాణాలలో అధికశ్రమ, స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. తెలీని పరిచయాలు లో జాగర్తలు అవసరము. వ్యక్తిగత ఆరోగ్యవిషయంలో, అధిక ఖర్చులు,దగ్గర ప్రయాణాలకు అవకాశం, ముఖ్య వ్యవహారాలలో శక్తి సామర్థ్యాలను పెంచుకుంటూ ముందుకు వెళ్ళడానికి కృషి చేస్తారు. వృత్తిపరమైన చికాకులు,ముఖ్యముగా కుటుంబ వ్యవహారాలు ఊహించని ఇబ్బందులను పెంచుతాయి. వారం మధ్యలో డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, వాహనమునకు సంబంధించిన ఇబ్బందులు, అధికం. గృహ వాతావరణం అసౌకర్యం, ప్రశాంతత తక్కువగా ఉంటుంది. వృత్తిపరమైన విషయాలలో ముఖ్యంగా సమయాలు అనవసర గందరగోళం. తలనొప్పి, కంటికి సంబంధించిన అనారోగ్యాలు, నిర్లక్ష్యం చేయరాదు. ఆరోగ్య, వాహన విషయాలు జాగ్రత్త. జ్ఞాపకశక్తి తగ్గుతుంది. వృత్తిపరంగా అనవసర వ్యక్తుల జోక్యం చికాకును సృష్టిస్తుంది. ఆరోగ్య ఆహార శ్రద్ధ చాలా అవసరం.

## మకరరాశి



ఉత్తరాషాడ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు
ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా ఆర్థిక విషయాలలో ఆటంకాలు, వాగ్దానాలు నిలుపుకోవడంలో ఇబ్బందులు, అనవసర ఖర్చులు కుటుంబ వ్యవహారాల్లో చికాకులను పెంచుతాయి. జీవిత భాగస్వామితో, కుటుంబములోని సభ్యులతో అనవసర వాదనలకు దూరంగా ఉండాలి, వ్యాపార వ్యవహారములలో, స్నేహ సంబంధాలలో తగిన జాగ్రత్తలు అవసరం. వారం మధ్యలో పౌరుషం పెరుగుతుంది నాయకత్వ లక్షణాల శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. వ్యక్తుల సహకారాన్ని పొందుతారు. నూతన గృహ వాహనములకు, రుణముల కొరకు ప్రయత్నాలుచేస్తారు. వారాంతంలో అధిక ఖర్చులు నియంత్రణ అవసరం కుటుంబ స్త్రీల సహకారాన్ని పొందుతారు. పూర్వ రుణములు చెల్లిస్తారు. మానసిక ప్రశాంతత తనే పెంచుకోవాలి. విందు వినోదాల్లో పాల్గొంటారు, సంతానము అభివృద్ధి కొరకు, ఇన్వెస్ట్మెంట్స్ కొరకు ప్రణాళికలుమంచి ఫలితాల కొరకు దత్తాత్రేయుని ఆరాధన మంచిది

## కుంభ రాశి



ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు
పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా భాగస్వామి వ్యవహారాల మీద దృష్టి సారిస్తారు. మానసిక ప్రశాంతతను పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు, జీవిత భాగస్వామి సహకరిస్తారు. ఉల్లాసంగా ఉత్సాహంగా కొత్త పనులు మొదలు పెడతారు అనవసర ఖర్చులను కొంతమేర నియంత్రించుకో గలుగుతారు. ఆరోగ్య విషయంలో ఖర్చులు. రహస్య శత్రువుల విషయంలో జాగ్రత్తలు అవసరం, బాతృ వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. వారం మధ్యలో కుటుంబ వ్యవహారాలలో, ఆర్థిక విషయాలలో అనవసర వ్యక్తుల ప్రమేయాన్ని అధిగమించడానికి ప్రయత్నం చేస్తారు. భాగస్వామి కుటుంబ సభ్యులతో అభిప్రాయ బేధాలుకు దూరంగా ఉండాలి. దీర్ఘకాలిక అనారోగ్యాలను అధిగమించాలి అన్న విధానాల్లో శ్రద్ధ తీసుకుంటారు. వారం చివరిలోనూతన వాహన కొనుగోలు కొరకు, భాగస్వామికి బహుమానాల కొరకు వెచ్చిస్తారు. విద్యార్థులకు పోటీతత్వం పెరుగుతుంది, రుణములు చెల్లిస్తారు, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది,

## మీన రాశి



పూర్వాభాద్ర 4వ పాదము -
ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ఫలితములు గమనించగా ఆర్థిక ఖర్చులు నియంత్రించుకోవడానికి ప్రయత్నం చేస్తారు, మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. సమయానికి ఆహార స్వీకరణ విశ్రాంతి అవసరం,సంతాన ఆరోగ్య సంబంధమైన, పెట్టుబడులు విషయాలలో, కొంత చికాకులు. ఉద్వేగాల అధికంగా ఉంటాయి. వృత్తిపరమైన ప్రయాణములు. జీవిత భాగస్వామితోను వారి యొక్క బంధువులతో మాట్లాడేటప్పుడు, అనవసర అపార్థములకు లోను కాకుండా జాగ్రత్తలు అవసరం. పౌరుషం నాయకత్వ లక్షణాలు ఆదిపత్య ధోరణిని విడనాడాలి. చిన్న చిన్న విషయాలకి కలహములు, అపార్థములు ఏర్పడే అవకాశం ఉన్న రిత్య జాగ్రత్తలు అవసరం. మధ్యలో వాతావరణం అనుకూలంగా ఉంటుంది, షాపింగులు, విందు వినోదాల్లో పాల్గొంటారు. సామర్థ్యం పెరుగుతుంది, ముఖ్యంగా తోబుట్టులతో, భాగస్వామితో అనవసర అపార్థములు తగ్గుతాయి ప్రయాణములు చేయునప్పుడు, ముఖ్యంగా డ్రైవింగ్ సందర్భాలలో విష్ణు: గరుడ వాహన అనే శ్లోకాన్ని పట్టించడం మేలు.


నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

డా. ఈడ్పుగంటి పద్మజారాణి

9849252852 - 7506976164 - padma.suryapaper@gmail.com




సూర్య



సమంత